
# ఆయిల్‌ఫామ్ సాగుతో నిరంతర దిగుబడి



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్, జూన్7, ప్రభాతవార్త**

ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు నిరంతరం దిగుబడి ఉంటుందని ఆయిల్ ఫామ్ మానిటరింగ్ ఆఫీసర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగు గురించి రైతులకు ఫీల్డ్ ఆఫీసర్ రవళితో కలిసి అవగాహన కల్పించారు. ఆయిల్ ఫామ్ సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడి వివరాలను రైతులకు వివరించారు. ఈ దిగుబడి, ఆదాయంతో రైతులు ఆర్థిక పురోగతి సాధించవచ్చని సూచించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


# గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బంధీగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లా నోడల్ అధికారి గరిమా అగర్వాల్‌తో కలిసి పరీక్ష నిర్వహణపై రూట్ అధికారులు, డిపార్టుమెంట, ఐడెంటిఫికేషన్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. టిజిపిఎస్‌సి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఈనెల 9న నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని 21 పరీక్ష కేంద్రాలలో తగు ఏర్పాట్లు పూర్తి చేయాలని అదేశించారు. డిపార్టుమెంట్ అధికారులు అన్ని పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు పరీక్ష కేంద్రంలో రక్షణ ఏర్పాట్లు, విద్యుత్, మరుగుదొడ్లు, ఫర్నిచర్, తాగునీరు తదితర ఏర్పాట్లను పరిశీలించి పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్‌లకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని అదేశించారు. ఐడెంటిఫికేషన్ అధికారులు పరీక్ష కేంద్రాలలోకి వచ్చే అభ్యర్థుల హాల్ టికెట్ ఇతర గుర్తింపు కార్డలను పరిశీలించి లోపలోకి పంపాలన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు మెయిన్ గేట్ వద్ద పరీక్ష హాల్ వద్ద క్షుణంగా తనిఖీ చేసి పంపించాలన్నారు. జిల్లాలో 8223 మంది పరీక్ష రాయనున్నారని తెలిపారు. 13 మంది అంద దివ్యాంగ అభ్యర్థులు ఉన్నారని వారికి ఇంటర్మీడియట్ వరకు మాత్రమే చదివిన వారిని సహాయకులుగా నియమించి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

పరీక్ష రాయించాలన్నారు. పరీక్ష సమయం పూర్తి అయ్యే వరకు పరీక్ష కేంద్రం నుంచి ఎవరు బయటకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. పరీక్ష హాళ్లలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలన అనుమతించరాదన్నారు.

### సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో

**సంగారెడ్డి టౌన్, జూన్ 7, ప్రభాతవార్త:** ఈ నెల 9న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిన్ (టిజిపియస్‌సి) జిల్లా వ్యాప్తంగా 16 కేంద్రాల్లో జరిగే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలను పక్కాగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రూప్-1 పరీక్ష నిర్వహణ కొరకు నియమించిన పరశీలకులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించి పరి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

శీలకులకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్స్ యాక్షన్ ప్లాన్ కార్యాచరణతో పరీక్ష కేంద్రాలను పరిశీలించాలన్నారు. 16 కేంద్రాలలో నిర్వహించే పరీక్షలు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతాయన్నారు. 9672 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. పరీక్ష కేంద్రాలు, హాల్ టికెట్ డౌన్ లోడ్‌ల గురించి జిల్లా స్థాయి హెల్ప్‌లైన్ 0855276155ను సంప్రదించాలన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్‌లను మాత్రమే వినియోగించాల్సి ఉంటుందన్నారు. హాల్ టికెట్‌లో ఫోటో సరిగ్గా కనబడకపోతే అభ్యర్థి మూడు పాస్ ఫోర్టు సైజ్ ఫోటోలను అండర్ టేకింగ్ ఫామ్‌పై గెజిటెడ్ అధికారిచే ధృవీకరించుకుని రావాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు షాస్, సాక్స్ ధరించరాదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి ఆహ్వానిస్తారని, 10 గంటల తర్వాత ఒక్క నిమిషయం ఆలస్యమైనా అనుమతించరన్నారు.

# 9న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత

## -జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి

**సంగారెడ్డి టౌన్, జూన్ 7, ప్రభాతవార్త:** ఈ నెల 9న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిన్ (టిజిపియస్‌సి) జిల్లా వ్యాప్తంగా 16 కేంద్రాల్లో జరిగే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పి విడుదల చేసిన పత్రిక ప్రకటన ప్రకారం... 9672 మంది అభ్యర్థులు హాజరయ్యే పరీక్షకు ఉదయం 10 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించబోమన్నారు. పరీక్ష కేంద్రాలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పట్టణ ప్రధాన రోడ్లు, చౌరస్తాల్లో సూచన బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అత్యవసర సేవలకు ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ సిబ్బంది, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంటారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సోక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో జిరాక్సు సెంటర్ల తెరిచి ఉంచకూడదన్నారు. ఆర్టీసి ఆధ్వర్యంలో ప్రతి పరీక్ష కేంద్రానికి ప్రత్యేక బస్సులు నడపనున్నారన్నారు. బయోమెట్రిక్ విధానం ద్వార హాజరు తీసుకోవడం జరుగుతుందన్నారు. అభ్యర్థులను ఉదయం 9 గంటల నుంచే పరీక్ష హాల్‌లోని అనుమతిస్తారన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఉద్యగి గుర్తింపు కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డును విధిగా తీసుకుని రావాలన్నారు. హాల్ టికెట్‌పై ఫోటో సరిగ్గా కానరాకపోతే 3 కలర్ ఫోటోలు తీసుకుని హాల్ టికెట్‌పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకుని రావాలన్నారు. పరీక్ష రాయడానికి బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్సులను మాత్రమే వాడాల్సి ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, క్యాలుకులేటర్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్, టాబ్లెట్స్, షాస్, హియ రింగ్ సొల్యూషన్‌కు సంబంధించి గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు. పరీక్ష కేంద్రం నుంచి 1 గంట వరకు అభ్యర్థులను బయటకి వదలన్నారు. మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్‌కు పాల్పడిన అభ్యర్థులపై చట్టప రమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**-పరీక్ష కేంద్రాల వివరాలు...**

ఈ నెల 9న జరిగే గ్రూప్-1 పరీక్ష కేంద్రాల వివరాలు ఇలా ఉన్నాయి. గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ (గీతం కాలేఘ్ రుద్రారం-2, ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాల-2, సెయింట్ ఆంథోని జూనియర్ కళాశాల శాంతినగర్-1, సెయింట్ ఆంథోని హైస్కూల్ శాంతినగర్-1, పాలిటెక్నిక్ కళాశాల శివంపేట-1, తార కళాశాల-1, కరుణ స్కూల్-1, ఎస్‌వి జూనియర్ కళాశాల-1, జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల-2, ఎల్లంకి ఇంజనీరింగ్ కళాశాల కృష్ణారెడ్డిపేట్-1, రత్నపురి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ (హత్నూర్)-1, కారామెల్ స్కూల్ (చింతల్ చెర్వు)-1లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి వివరించారు.

# కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

## -ఏవో రాజశేఖర్, ఎస్ఐ శ్రీనివాస్

**నర్సాపూర్ జూన్ 7. ప్రభాతవార్త :**

పర్టిలైజర్, విత్తనాలు విక్రయించే డీలర్లు కల్తీ విత్తనాలు విక్రయించినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని నర్సాపూర్ వ్యవసాయ శాఖ ఏవో రాజశేఖర్, ఎస్ఐ శ్రీనివాస్‌లు హెచ్చరించారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని పలు పర్టిలైజర్ దుకాణాలను టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈసందర్బంగా వారు ఈ దుకాణాలలోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్బంగా వ్యవసాయ శాఖ ఏవో రాజశేఖర్, ఎస్ఐ శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఎవరైనా పర్టిలైజర్ డీలర్లు కల్తీ విత్తనాలు విక్రయించినట్లైతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో ఎవరైనా పర్టిలైజర్ డీలర్లు కల్తీ విత్తనాలు అమ్ముతున్నారని తెలిస్తే రైతులు తమకు ఫిర్యాదు చేయాలని వారు సూచించారు. ఈటాస్క్ ఫోర్స్ తనిఖీ లో వ్యవసాయ శాఖ ఏవో రాజశేఖర్, ఎస్ఐ శ్రీనివాస్ లు తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పసలేని మండల సర్వసభ్య సమావేశం




సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ వెంకటేశ్వర్లు

**కొండపాక, జూన్ 7, ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని తహశీల్దార్ దిలీఫ్ నాయక్‌ను ఎంపిటీసి చింతల సాయిబాబా కోరారు. శుక్రవారం మండల సర్వ సభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షురాలు అనసూయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా ఐఒసి భవనం చుట్టు నిర్మించిన ప్రహరీ గోడ నిర్మాణంలో అవకతవకలు జరిగాయని అరోపిస్తూ పిఆర్ ఎఈ తిరుపతిరెడ్డిని దానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వలని, మీడియా ప్రతినిధులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సాయిబాబా కోరారు. పాఠశాలలు పునర్ ప్రారంభం కాగానే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేస్తామని మండల విద్యాధికారి పి. శ్రీనివాస్‌రెడ్డి సమావేశంలో తన శాఖకు సంబంధించిన నివేదికను సమర్పిస్తు అన్నారు. విద్యుత్ వైర్ల కింద హరిత హారం కార్యక్రమంలో మొక్కలు నాటకుండా చూడాలని ఎంపిటీసి అంజనేయులు సభ దృష్టికి తెచ్చారు. వివిధ శాఖాల అధికారులు వారి శాఖాల నివేదికలను చదివి సభకు వినిపించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ దిలీఫ్ నాయక్, ఎంపిటీసి సభ్యులు నందాల శ్రీనివాస్, యెల్లు హరిత, అరుట్ల లక్ష్మి, పిల్లి శీరిష, ఖమ్మంపల్లి యాదగిరి, గురజాడ బాలాజీ, మండల కో అప్షన్ సభ్యుడు అజీమొద్దిన్ తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎంపిటీసిలకు ఇదే చిట్ట చివరి సర్వ సభ్య సమావేశం. కాని ఈ సమావేశంలో ఏలాంటి అభివృద్ది పనుల పై చర్చ జరగకుండా, అధికారులతో పని తీసుకునే విధంగా చర్యలు తీసుకొకుండా చాలా సప్పాగా సమావేశం కొనసాగింది.

# చెరువు భూమి కబ్జా...పట్టించుకోని అధికారులు

## -ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం



కబ్జాకు గురవుతున్న చెరువు భూమిని పరిశీలిస్తున్న ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం

**జహీరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:**

నయోజకవర్గంలోని కోహీర్ మండలంలోని చింతల్‌ఘట్ గ్రామంలోని చెరువు భూమి కబ్జాకు గురవుతున్నా అధికారులకు పట్టకపోవడం విడ్డూరంగా ఉందని ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నరోత్తం కబ్జాకు గురవుతున్న చెరువు భూమిని పరిశీలించారు. ఈ సందర్బంగా నరోత్తం మాట్లాడుతూ గ్రామ శివారులోని 113, 114 సర్వే నంబర్‌లోని గుండం చెరువు కబ్జాకు గురయిందని రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో జాయింట్ సర్వే జరుగుతున్నట్లు తెలుసుకుని నరోత్తం సంఘటన స్థలానికి చేరుకుని కబ్జాను పరిశీలించారు. రెవిన్యూ ఇరిగేషన్ శాఖల సమన్వయ లోపం మూలంగా జాయింట్ సర్వే జరిగినట్లు కనిపించలేదన్నారు. చెరువును పూర్తిగా పరిశీలిస్తే చెరువు కింద గల 6 ఎకరాలకు పైగా భూమి కబ్జాకు గురయిందన్నారు. ఏడాది క్రితమే కొంత భూమి కబ్జాకు గురియిందని, అధికారులు పట్టించుకోకపోవడంతో మిగితాది ఈ సంవత్సరం అక్రమార్కులు కబ్జాకు పాల్పడ్డారన్నారు. నియోజకవర్గంలో 123 చెరువుల పరిధిలో 20వేల ఎకరాలు సాగుకావాల్సి ఉందని, ఇరిగేషన్ శాఖకు ఒక ఈఈ, మండలానికి ఒక డిఈఈ, డిఈఈ కింద ఒక ఏఈఈలు విధులు నిర్వహిస్తున్నా ఒక్క ఎకరం కూడా సాగుకు నోచుకోవడం లేదంటే అధికారుల పనితీరుపై ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనుమతులు (ఇరిగేషన్ శాఖ) లేనిదే నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం కాని, మరలించడం కాని చేయరాదన్నారు. జహీరాబాద్ పట్టణంలోని దోబీఘాట్, హౌజింగ్ బోర్డు నుంచి వెళ్లే నీటి కాలువ, హుగ్గెల్లి గ్రామంలో వరద కాఉవ, అల్గోల్ గ్రామంలో 5 చెక్ డ్యాంలు ధ్వంసం చేసి ఉసిక వాగు ప్రవాహాన్ని మరలించి వాగు విస్తీర్ణాన్ని కుందించడం జరిగిందన్నారు. పర్శపల్లిలోని తైదులచెరువు, ఆనెకుంటలోని వరద నీటి కాలువ కబ్జాకు గురి కావడం జరిగిందని గుర్తు చేశారు. గతంలోని సీఈ, ఎస్ఈలకు ఫిర్యాదు చేసినా అధికారుల్లో చలనం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా తను జిల్లా పరిషత్ సమావేశంలో కబ్జాను ప్రస్తావించినా చర్యలు తీసుకోలేదని విస్మయం వ్యక్తం చేశారు. అధికారులు, కబ్జాకోరులు కుమ్మకు అయినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నియోజ కవర్గంలో భూముల రేట్లు ఆకాశానికి అంటడంతో కబ్జాదారుల కన్ను చెరువు భూములపై పడిందన్నారు. అధికారులు స్పందించి ఇరిగేషన్ భూములను గుర్తించి చెరువుల ఎఫ్‌టిఎల్ సర్వేలు చేసి ఖరీదైన ఇరిగేషన్ భూములన్నింటిని కాపాడుకోవాల్సిన అవసరం అధికారులపై ఉందని గుర్తు చేశారు. అధికారులు స్పందించకుంటే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని నరోత్తం హెచ్చరించారు.

# పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -హుస్నాబాద్ జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని



.మొక్కలు నాటుతున్న జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని

**హుస్నాబాద్, జూన్7, ప్రభాతవార్త**

పర్యావరణ రక్షణ ప్రతీ ఒక్కరి బాద్యత అని పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని హుస్నాబాద్ జూనియర్ సివిల్ జడ్జ్ శివరంజిని అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోర్టు సిబ్బంది, న్యాయవాదులతో కలసి మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాబోయే తరాలు, పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీ ఒక్కరు ఒక్క మొక్కను నాటడంతో పాటు నాటిన ప్రతీ మొక్కను రక్షించుకోవాలన్నారు. ఇప్పటికే భూమిపై కాలుష్యం పెరిగి ఎంతో మంది దీర్ఘకాలిక వ్యాదులతో పాటు క్యాన్సర్ లాంటి వ్యాధులు సోకి మరణాల సంఖ్య పెరిగిపోతుందన్నారు. ప్రతీ ఒక్కరు కనీసం ఒక్క మొక్కను నాటి కాలుష్య రహిత పర్యావరణాన్ని తయారు చేసుకోవాల్సిన బాద్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. అంతేకాకుండా చిన్న చిన్న గొడవలకు పోలీస్ స్టేషన్లు కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృదా చేసుకోవద్దని పెద్ద మనుషుల సమక్షంలో కూర్చొండి మాట్లాడుకుంటే సమయం, డబ్బు రెండు మిగులుతాయన్నారు. కోర్టులో ఇదివరకే ఉన్న కేసులు రాజీకి వస్తే లోక్ అధాలత్‌లో తొలగించుకునే అవకాశం ఉందని సూచించారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులతో పాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## -నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్



8 వ వార్డులో పర్యటించి సమస్యలనుఅడిగి తెలుసుకుంటున్న మున్సి పల్ చైర్మన్ అశోక్‌గౌడ్, కౌన్సిలర్ రాంచందర్

**నర్సాపూర్ జూన్ 7. ప్రభాతవార్త :**

వర్షాకాంల సమీపిస్తునందున ప్రజలందరు తమ పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డులో వార్డు కౌన్సిలర్ పంబళ్ళ రాంచందర్‌తో కలిసి వార్డులో పర్యటించి మురికికాలువలు, వీధిదీపాలు, మంచి నీటి సరఫరా నిర్వహణ, సిసి రోడ్లు, డ్రైనేజీ , కరెంటు సమస్యలతో పాటు వార్డు సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపించినందున ప్రజలందరు వార్డులో పరిసరాలను ఎప్పడికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అ దేవిదంగా ఈ వార్డులో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదేవిదంగా ఈ వార్డులోని సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆయన మున్సిఫల్ సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ ,కౌన్సిలర్ పంబళ్ళ రాంచందర్ తో పాటు బిఆర్ఎస్ నా యకులు జ్ఞానేశ్వర్‌గుప్త, ,బాలరాజు, శానిటెరి ఇన్స్‌పెక్టర్ సల్ల మురళీ, వార్డు అధికారి ఉదయ్, రాములు, రణ్‌దీప్, జవాన్, ఎల్లం, నర్సింగ్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక లారీలపై టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడులు

## -5 లారీలు సీజ్-కేసులు నమోదు




టాస్క్ ఫోర్స్ దాడుల్లో సీజ్ అయిన ఇసుక లారీలు

**అల్లాదుర్గం, జూన్ 7, ప్రభాతవార్త:** అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీలపై టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్రవారం మెరుపు దాడులు నిర్వహించి 5 ఇసుక లారీలను సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు జిల్లా టాస్క్‌ఫోర్స్ సి తిరుమలేష్ తెలిపారు. సిఐ తిరుమలేష్ కథనం ప్రకారం...అల్లాదుర్గం ఐబీ చౌరస్తా మీదుగా బీర్కూర్ నుంచి జహీరాబాద్, కర్ణాటకలోని బీదర్ ప్రాంతాలకు ఓవర్ లోడ్‌తో ఇసుకను తరలిస్తున్న 5 లారీలను సీజ్ చేశామన్నారు. గత నెల రోజుల నుంచి అక్రమంగా ఇసుకు రవాణా చేస్తూ బిర్కూర్ నుంచి ఎలాంటి బిల్లులు లేకుండా ఓవర్ లోడ్‌తో ఇసుకును తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా ఆర్జిస్తున్న అక్రమార్కుల ఆటను కట్టడి చేసేందుకు పూనుకున్నామన్నారు. ఓవర్ లోడ్‌తో వెళుతున్న 5 ఇసుక లారీలను సీజ్ చేసి లారీ డ్రైవర్‌లపై కేసులు నమోదు చేసినట్ల అల్లాదుర్గం ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు.

# వ్యక్తిగత శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

## -జిల్లా వైద్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్

**హుస్నాబాద్, జూన్7, ప్రభాతవార్త**



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వైద్యశాఖ అధికారి

వ్యక్తిగత శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా వైద్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రోజున అక్కన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వారు సందర్శించారు. ఈ సందర్బంగా వైద్యులతో మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న నేపధ్యంలో ప్రజలకు సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన కల్పించాలని, ప్రజలకు కచ్చితంగా వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం ఆసు పత్రిలోని వార్డులలో చికిత్స పొం దుతున్న రోగుల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకుని ఫార్మసి స్టోర్, మందుల పంపిణీ రిజిస్టర్‌లను పరిశీలించారు. వర్షాకాలం వచ్చే అంటు వ్యాదులు కలుషిత నీరు తాగడం, దోమలు కుట్టడం ద్వార వస్తాయన్నారు. వీటికి సంబందించి మందులు ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలన్నారు. అంతే కాకుండా ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్యను, గర్భిణీల సంఖ్యను పెంచాలని గర్భిణీలు, బిడ్డల సంక్షేమం కోసం సంక్షేమ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌వో శ్రీనివాస్, వైద్యాధికారులు రమ్య, ఎమ్‌ఎల్‌హెచ్‌పి డాక్టర్ వినిత, సిహెచ్‌వో శబ్దప్రకాష్, జమీరుద్దిన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ అదర్శ పాఠశాలల పనులను 20లోగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

అమ్మ అదర్శ పాఠశాలల కార్య క్రమం ద్వారా ప్రభుత్వ పాఠ శాలలో చేపట్టిన పనులను ఈనె ల 20లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను అదేశించా రు. జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవా రం పంచాయతీ రాజ్, ఈడబ్ల్యు ఐడీసీ ఇంజనీర్లు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రభు త్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు అమ్మ అదర్శ పాఠశాలల కారయ క్రమం కింద జిల్లాలో 814 పాఠశాలల్లో విద్యుత్, తరగతి గదులు, మరుగుదొడ్లు, కిషన్ షెడ్లు, ప్రహారి గోడల మర మ్మత్తు పనులు చేపట్టడం జరిగిందన్నారు. పాఠశాలల పున: ప్రారంభం కావడానికి 5 రోజుల సమయం మాత్రమే ఉందన్నారు. పనుల నత్తనడకపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈనెల 20లోగా వంద శా తం పనులు పూర్తి చేయాలన్నారు. ఈనెల 10న మండలాల్లో ఎంపిడిఓలు, ఎంఈవోలు, పంచాయతీరాజ్ ఇంజర్లు, ఐకెపి వివోలు, హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించి పనుల్లో



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

వేగం పెంచాలని డీఈవోను అదేశించారు. కార్యక్రమంలో వివిధశాఖల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# హత్నూర కంకర క్రషర్ అనుమతులు రద్దు చేయాలి



మైనింగ్ ఎడికి సమస్యలు వివరిస్తున్న గ్రామస్థులు

**హత్నూర జూన్ 7, ప్రభాతవార్త:**

హత్నూరలోని కంకర క్రషర్ అనుమతులు రద్దుచేయలని హత్నూర గ్రామస్థులు చేపట్టిన కార్యాక్రమాన్ని ఉదృతం చేయడానికి సిద్దమవుతున్నారు. హత్నూరలోని కంకర క్రషర్‌వల్ల హత్నూర గ్రామస్థులతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, క్రషర్ యాజమాన్యం ప్రభుత్వ నిభంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా తవ్వకాలు సాగిస్తున్నారని గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు, మైనింగ్ అధికారులకు రాతపూర్వకంగా పిర్యాదులు చేశారు. పిర్యాదులను పురస్కరించుకొని గురువారం మైనింగ్ ఎడి రఘుబాబు హత్నూరలోని కంకర క్రషర్ వద్ద గ్రామస్థుల సమక్షంలో విచారణ జరిపారు. ఐదుఎకరాలకు అనుమతులు ఉంటే, 30ఎకరాలలో తవ్వకాలు సాగిస్తున్నారని, వేబిల్లులు వినియోగించకుండా, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగిస్తున్నారని, ఓవర్‌లోడ్‌తో వాహనాలలో కంకర తరలిస్తున్నారని, లీజు నిర్ణీత గడువు అనంతరం, గ్రామ సభ, ప్రజాబిప్రాయసేకరణ చేయకుండానే కంకర క్రషర్‌ను నిర్వహిస్తున్నారని, కంకర క్రషర్ నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని, అక్రమపద్దతిలో తీసుకున్న రినివల్ అనుమతులు రద్దుచేయాలని మైనింగ్ ఎడి రఘుబాబును గ్రామస్థులు కోరారు. ఈసందర్బంగా మైనింగ్ ఎడి మాట్లాడుతూ హత్నూర తహసిల్దార్ ద్వారా వచ్చిన ప్రదిపాదన మేరకు లీజును రినివల్ చేసినట్లు రికార్డులలో ఉందని, లీజురద్దు చేయాలంటే, తహసిల్దార్ ద్వారా ప్రదిపాదనలు వస్తే లీజురద్దు చేస్తామని ఏడి అన్నారు. వారంలోగా, తమశాఖ సర్వేయర్ ద్వారా సర్వే చేయించే, అవకతవకలు జరిగితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏడి రఘుబాబు హత్నూర గ్రామస్థులకు హామీ ఇచ్చారు.

# షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**హుస్నాబాద్, జూన్7, ప్రభాతవార్త**

షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం అయిన సంఘటన హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని రెడ్డి కాలనీలో ఒక ఇంట్లో ఎస్‌కె అమీద్ అనే వ్యక్తి కుటుంబం గత కొద్దేళ్లుగా అద్దెకు ఉంటున్నారు. అయితే శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో షాట్ సర్క్యూట్ జరిగి ఇంట్లో ఉన్న ఫ్రిజ్, వాషింగ్ మిషన్‌తో పాటు ఇంట్లో ఉన్న వంట సరుకులు, దుస్తులు పూర్తిగా దగ్ధమై పెద్ద ఎత్తున మంటలు, పొగలు రావడంతో గమణించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా వెంటనే స్పందించిన సిబ్బంది ఇంటికి వచ్చే విద్యుత్ సరఫరాను ఆపేసి మంటలు ఆర్పారు. ప్రమాదం జరిగినప్పుడు ఇంట్లో ఎవనూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. అయితే జరిగిన షాట్ సర్క్యూట్ వల్ల దాదాపు 3లక్షల వరకు నష్టపోయినట్లు బాదిత కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాని వేడుకుంటున్నారు.



షాట్ సర్క్యూట్‌తో దగ్ధమైన ఫ్రిజ్ దృశ్యం

## మాజీ సర్పంచ్‌తో పాటు కొడుకుపై కేసు నమోదు

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 7, ప్రభాతవార్త:** ప్లాట్ కబ్జా చేసి బెదిరింపులకు పాల్పడిన మాజీ సర్పంచ్‌తో పాటు అతని కొడుకుపై పోచారం ఐటీ కారిడార్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ రాజువర్మ కథనం ప్రకారం.. నగరంలోని బేగంపేట్‌కు చెందిన మల్లారెడ్డి 2005 సంవత్సరంలో చౌదరిగూడ సర్వేనెంబరు 261లో 756 ప్లాటును కొనుగోలు చేశాడు. ప్లాట్ యాజమాని మల్లారెడ్డి తన ప్లాట్ చుట్టూ ప్రహారీ నిర్మించుకుని అందులో బోరుబావి ఏర్పాటు చేశాడు. ప్లాట్ కన్నేసిన చౌదరిగూడ గ్రామ మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్ అతడి కుమారుడు బైరు విఘ్నేష్ గౌడ్‌లు ప్లాట్‌ను కబ్జాచేసి ప్రహారితో పాటు బోరు బావిని ధ్వంసం చేసినట్లు బాధితుడు తెలిపారు. తన ప్లాటు కబ్జా విషయమై మాజీ సర్పంచ్‌ను అడుగగా ఏమి చేస్తావో చేసుకోమ్మని బెదిరింపులకు పాల్పడినట్లు బాధితుడు మల్లారెడ్డి ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో స్పందించిన అధికారులు విచారణ చేపట్టి కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పోచారం ఐటీసీ పోలీసులకు ఆదేశించినట్లు తెలిపారు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు ప్లాట్ కబ్జాకు ఒడిగట్టిన తండ్రి కొడుకులు బైరు రాములుగౌడ్, విఘ్నేష్ గౌడ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తెల్లరేషన్‌కార్డు దారులు విద్యుత్ బిల్లు చెల్లించకండి


మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జూన్ 7, ప్రభాతవార్త:** గృహజ్యోతి పథకం కింద ధరఖాస్తు చేసుకున్న తెల్లరేషన్‌కార్డు కల్గి ఉన్న వారు 200 యూనిట్ల లోపు వినియోగదారులు జీరో బిల్లు రాకపోయినా విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లు కోసం ధరఖాస్తు చేసుకున్న వినియోగదారులకు 200 లోపు యూనిట్ల విద్యుత్ వాడిన వారు బిల్లు వస్తే చెల్లించకూడదని విద్యుత్ అధికారులతో చర్చించి ఈవిషయాన్ని ధృవీకరిస్తున్నట్లు తెలిపారు. ఈవిషయంలో వినియోగదారులు ఏలాంటి ఆందోళన చెందకూడదని కొందరు అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసుయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు


ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు

**యాచారం జూన్7,ప్రభాతవార్త :** భారీ మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీం పట్నం కార్యకర్తలు, నాయకులకు రుణపడి ఉంటానని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. మంచాల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువ ర్ధన్ రెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు,ఆరుట్ల ఎంపిటిసి కావలి శ్రీనివాస్,నోముల ఎంపిటిసి జయనందం,మాజీ సర్పంచ్‌లు,తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**యాచారం జూన్7,ప్రభాతవార్త :** తన భూమి ఇతరులు సాగు చేసుకుని ఇవ్వడంలేదని ఓ రైతు యాచారం పోలిస్ స్టేషన్‌లో డిజిల్ పోసుకొని ఆత్మహత్యయత్నం చేసిన సంఘటన యాచారం పోలిస్ స్టేషన్‌లో శుక్రశారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన సభావత్ బిక్కు అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గతంలో బిక్కుకు సంబంధించిన భూమిని పలుమార్లు పోలిసులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని డిజిల్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలిసులు తెలిపారు.

## ప్రభుత్వ డైట్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

**వికారాబాద్,జూన్ 7, ప్రభాతవార్త:** ప్రభుత్వ డైట్, ప్రైవేటు డి.ఇఎల్.ఇడి కళాశాలలో ప్రవేశాలకై జూన్ 6 నుంచి 30 వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని వికారాబాద్ ప్రభుత్వ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రామాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-26 రెండు సంవత్సరముల డి.ఇఎల్.ఇడి కోర్సు తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ మీడియాలలో చేరడానికి ఆన్ లైన్ లో అప్లికేషన్ లు సమర్పించుకోవాలని పేర్కొన్నారు. ఆన్ లైన్ ప్రవేశ పరీక్ష జూలై 10న నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్ష కంప్యూటర్ బేస్డ్(ఆన్ లైన్ మోడ్) ద్వారా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఇంటర్మీడియట్ లో ఓసి, బిసి అభ్యర్థులు 50 శాతం మార్కులతో, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు 45 శాతం మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు సెప్టెంబర్ 1,2024 నాటికి 17 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. పూర్తి వివరాలకోసం వెబ్‌సైట్‌లో చూసుకోవాల్సిందిగా డైట్ ప్రిన్సిపాల్ తెలిపారు.

## స్కూల్ యూనిఫామ్‌లు విద్యార్థులకు సకాలంలో అందించాలి : కలెక్టర్


యూనిఫామ్‌లు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** స్కూల్ యూనిఫామ్‌లను విద్యార్థులకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రశారం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులచే తయారు చేయబడిన స్కూల్ యూనిఫామ్‌లను జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళా సంఘాలు మంచి నాణ్యత,డిజైన్‌తో తయారు చేశారన్నారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అభినందించారు.ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లను సకాలంలో అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.యూనిపామ్‌ల పంపణీలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి,అడిషనల్ డిఆర్డివో సరోజ,డిపిఎంలు రామ్ మూర్తి,నర్సింలు,జిల్లా మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు,సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలి

### ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలి : కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి


ప్రభుత్వ అధికారులకు ప్రజా సమస్యలను వివరిస్తున్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, తదితరులు

**మహేశ్వరం, జూన్ 7 ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించి సకాలంలో ప్రభుత్వ పథకాలు అందేవిధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ శాసన సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహేశ్వరం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను మండల పరిషత్ అధ్యక్షురాలు సునితా అంధ్యానాయక్‌తో కలిసి అధికారులతో మాట్లాడారు. మహేశ్వరం మండలంలోని పలు గ్రామాల్లోని ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ నిత్యం పలు ఫిర్యాదులు వస్తున్నాయని అందులో భాగంగానే తాము ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో తాగు నీటి సమస్య అధికమవుతుందని, భూగర్భజలాలు అడుగంటిన విషయాన్ని పలు గ్రామాల ప్రజలు, పార్టీ నాయకులు తమ దృష్టినికి తీసుకురావడం జరిగిందని లక్ష్మారెడ్డి తెలిపారు. మండలంలో మంచినీటిని ప్రజలకు సకాలంలో అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామాల్లోని రోడ్లు, కనీస సదుపాయాలైన విద్యుత్, ఆరోగ్యం వంటి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని కోరారు. మహేశ్వరం ఎంమ్మార్వో కార్యాలయంలోని పురాతన భవనాన్ని పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని త్వరగా పూర్తి చేయించడానికి జిల్లా మంత్రి శ్రీధర్ బాబుతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తెస్తామన్నారు. మిగితా ప్రజా సమస్యలను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి స్థానికంగా ఉండే నాయకులతో పాటు మండల పరిషత్ అధ్యక్షురాలుతో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకీశ్వర్ ముదిరాజ్, ఎం. మురళిదర్‌రెడ్డి, అంధ్యానాయక్, ఆవుల యాదయ్య, ఇంద్రకంటి నర్సింహ్మాగౌడ్, శివ,జి.జంగయ్య పాల్గొన్నారు.

# వాట్సాప్ గ్రూప్‌లో ఫొటోలు తొలగించినందుకే హత్య

### ఇద్దరు యువకుల హత్య కేసును ఛేదించిన పోలీసులు
### అవమానంగా భావించిన మాజీ స్నేహితుడే హత్యకు కుట్ర
### సహకరించిన మరో ఆరుగురు స్నేహితులు
### హత్యకు పాల్పడిన ఏడుగురు ముద్దాయిల అరెస్టు
### వివరాలు వెల్లడించిన డిసిపి నారాయణరెడ్డి


హత్య కేసు వివరాలను వెల్లడిస్తున్న శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి

**ఆమనగల్లు/కడ్తాల, జూన్ 7, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కడ్తాల పట్టణ సమీపంలోని బట్టర్‌ప్లై సిటీ విల్లాలో జరిగిన జంట హత్యల కేసును పోలీసులు ఛేధించారు. హత్య కేసుకు సంబంధించిన 7గురు ముద్దాయిలను అరెస్టు చేసి హత్యకు వినియోగించిన కత్తి, సెల్ ఫోన్‌లు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచారు. షాద్‌నగర్ డీసీపీ నారాయణరెడ్డి శుక్రవారం శంషాబాద్ నగరంలోని డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలను వెళ్ళడించారు. డీసీపీ కథనం ప్రకారం రంగారెడ్డి జిల్లా కడ్తాల మండలం గోవిందపల్లి గ్రామానికి చెందిన గుండమోని శివ, శేషగిరి శివలు బంధువులు. వీరు జీవనోపాధి కోసం హైదరాబాద్‌లో ఉంటూ గుండమోని శివ మియాపూర్‌లో చికెన్‌షాపులో, శేషగిరి శివ కారు డ్రైవర్‌గా పనిచేస్తూ మీర్‌పేట్ గాయత్రి నగర్‌లో ఉంటున్నారు. వీరు అదే గ్రామానికి చెందిన (గోవిందపల్లి) గ్రామానికి చెందిన జలకం రవితో సన్నిహిత సంబంధాలు ఉండగా, వీరు ముగ్గురు గతంలో బీజేవైఎంలో కలిసి పనిచేశారు. కాగా గత కాలం క్రితం నుండి రవితో విభేదాలు రావడంతో వీరి స్నేహం దూరంగా మారిపోయింది. మృతులు గుండమోని శివ, శేషగిరి శివలు బీజేవైఎం వీడి కాంగ్రేస్ పార్టీలో చేరారు. దీంతో ముగ్గరి మధ్య విభేదాలు మరింత రాజుకుని ద్వేషాలు పెరిగిపోయినట్లు డీసీపీ వివరించారు. కాగా జూన్ 4న జలకం రవి పుట్టినరోజు వేడుకలను తన సొంత గ్రామం గోవిందాపల్లితోపాటు బట్టర్‌ప్లైసిటీలో అద్దెకు తీసుకున్న గదిలో జరుపుకున్నట్లు ఆయన వెళ్ళడించారు. వేడుకలకు సంబంధించిన దాదాపు 200 నుండి 300వరకు ఫోటోలను గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేయడం జరిగింది. దీంతో వందల సంఖ్యలో ఫోటోలు పోస్టు చేయడంతో అభ్యంతరం వ్యక్తం చేసిన గుండెమోని శివ, శేషగిరి శివలు వాట్సాప్ గ్రూప్ ఫోస్టు ద్వారా జలకం తీరును తప్పుబట్టుతూ కామెంట్ చేసి గ్రూప్ నుండి జలకం రవి నెంబర్‌ను డిలీట్ చేసేశారని డీసీసీ తెలిపారు. దీంతో రవి అవమానంగా భావించి ఇద్దరిపై కక్ష పెంచుకున్నారు. ఫోటోలు డిలీట్ చేయడం, కామెంట్‌లు పెట్టడం వంటి చర్యలతో గ్రామంలో తన పలుకుబడికి విఘాతం కలిగించారని రవి భావించాడన్నారు. దీంతో ఇద్దరిని ఎలాగైన తుద ముట్టించాలని కక్ష పెంచుకున్నాడు. ఇదే క్రమంలో ఆమనగల్లు మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లె నాగరాజుగౌడ్, తలకొండరాజు, గిలుకుంట్ల విజయ్, నిట్ట ప్రవీణ్, వల్లపుదాసు శేఖర్, తిరుపతి జగదీశ్‌గౌడ్‌లతో కలిసి పన్నాగం రచించారు. ఈమేరకు మృతి చెందిన ఇద్దరు యువకులు హైదరాబాద్‌లోని గాయత్రినగర్ చౌరస్తా లో ఉన్నారన్నా సమాచారం తెలుసుకుని జలకం రవి సంబంధించిన ఇన్నోవా క్రిష్టా టిఎస్ 07 జేడీ 1175 వాహనంలో అక్కడికి చేరుకుని ఇద్దరు యువకులను బలవంతంగా వాహనంలో ఎక్కించుకుని బట్టర్‌ప్లైసిటీలో అద్దెకు ఉంటున్న విల్లాకు తీసుకువచ్చారని డీసీపీ నారాయణరెడ్డి వివరించారు. అదే గదిలో యువకులను కత్తితో విచక్షణ రహితంగా పొడిచి హత్య చేశారన్నారు. అనంతరం గదికి తాళం వేసి పారిపోయారన్నారు. మృతుడు గుండ మోని శివ సోదరుడు గుండెమోని కరుణాకర్ హత్యలపై గురువారం ఫిర్యాదు చేయగా, కడ్తాల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు డీసీపీ వెళ్ళ డించారు. కమీషనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ మహంతి పర్య వేక్షణలో శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, అడిషినల్ డీసీ పీ శంషాబాద్ రాంకుమార్, షాద్‌నగరన ఏసీపీ రంగస్వామిల ఆధ్వర్యంలో కడ్తాల సీఐ శివప్రసాద్, సీసీఎస్ శంషాబాద్ సీఐ పవన్‌కుమార్, షాద్‌నగర్ రూరల్ సీఐ సత్యనారాయణ, కడ్తాల, తలకొండపల్లి ఎస్సైలు వరప్రసాద్, శ్రీకాంత్, హెడ్‌కానిస్టేబుల్‌లు రజనీకాంత్, గోపాల్, పోలీస్‌కానిస్టేబుల్‌లు రామకోటి, రఘునాయక్, యాదగిరి, మహేశ్, శ్యాంసన్‌ల బృందం కేసు దర్యాప్తును ముమ్మరం చేసి స్వల్పకాలంలోనే కేసును ఛేదించి 7గురు ముద్దాయిలను శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో అరెస్టు చేసినట్లు డీసీపీ నారాయణరెడ్డి వివరించారు. కాగా నిందితుల నుండి హత్యకు వినియోగించిన కత్తి, 8సెల్‌ఫోన్లు, ఇన్నోవా కారును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. స్వల్పకాలంలోనే కేసును ఛేధించిన పోలీసు బృందానికి రివార్డులు ప్రకటిస్తున్నట్లు డీసీపీ తెలిపారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వాహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### 9న పరీక్షలు..105సెంటర్లు, పరీక్షలకు హాజరు కానున్న 69,727మంది అభ్యర్థులు


గ్రూప్-1 పరీక్షల నిర్వాహణ కోసం జరిగిన సంబంధిత అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్లు అభిషేక్ ఆగస్త్య, విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 7, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఈ నెల 9వ తేదీన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు జరుగుతున్నందున పకడ్బంధీగ ఏర్పాట్లు చేయాలని ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగ ఎలాంటి తప్పిదాలు లేకుండ నిర్వహించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు అభిషేక్ ఆగస్త్య, విజయేందర్‌రెడ్డిలు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో గ్రూప్-1పరీక్షల ఏర్పాట్లపై వారు సంబంధిత అధికారులతో సమావేశాన్ని, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ 105సెంటర్లు ఏర్పాటు చేశారు. దీనిలో 69,727మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని అన్నారు. 105 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్, జాయింట్ కస్టోడియం ఆఫీసర్స్7, స్ట్రాంగ్ రూమ్స్ 7, రూట్స్ 18, రూట్ ఆఫీసర్లు 18మంది, ఫ్లయింగ్ స్క్వాడ్స్ 22మంది, ఐడింటిఫికేషన్ ఆఫీసర్స్ 276మంది, అబ్జర్వర్లు 105మందిని నియమించటం జరిగిం దన్నారు. జూన్ 9వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఈ పరీక్ష జరుగుతుందన్నారు. గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలపై డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్లు,ఫ్లయింగ్ స్క్వాడ్,ఐడింటిఫికేషన్ ఆఫీసర్స్,శాఖపరమైన అధికారులు, పరీక్షల నిర్వాహణ పరిశీలకులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు జాగ్రత్తగ నిర్వహించాలన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి విధులు నిర్వహించాలన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు కేంద్రాల్లో సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తిరిగి పరీక్ష కేంద్రాల నుంచి సమాధాన పత్రాలను రిసెప్షన్ సెంటర్లకు తరలించటంలో అప్రమత్తంగ వ్యవరించాలన్నారు. పోలీసు బందోబస్తుతో వెళ్లి పరీక్షా కేంద్రాల్లో లైజనింగ్ అధికారులకు అందజేయాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో 144సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా సమయంలో మూడు గంటల పాటు జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలన్నారు. ఆడ,మగ అభ్యర్థులను వేరు వేరుగా తనిఖీలు చేయాలన్నారు. 100శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్షలు రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ విద్యుత్, టాయిలెట్స్,త్రాగునీరు ఉండే విధంగ అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఐడెంటిఫికేషన్ అధికారులు అభ్యర్థి హాల్‌టికెట్, ఫోటోను క్షుణ్ణంగ పరిశీలించాలని అన్నా రు. ఛీఫ్‌సూపరిండెంట్లు,ఇన్విజిలేటర్స్ తమ విధులను సక్రమంగ నిర్వహించాలన్నారు. పరీక్ష సమయంలో ఎలాంటి తప్పులు జరిగినా సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రంలోకి ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు ప్రవేశించటానికి అనుమతి ఉంటుంద న్నారు. ఆ తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని అన్నారు. వారితో పాటు సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రంగారెడ్డి జిల్లాలో..


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త :** గ్రూపు 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ జూన్ 9న నిర్వహించే గ్రూప 1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలపై ఫ్లయింగ్ స్క్వాడ్ సిట్టింగ్ స్క్వాడ్ ఐడెంటిఫికేషన్ అధికారులు, శాఖ పరమైన అధికారు లు, పరీక్ష నిర్వహణ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాన్ని న్విహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిల్లాలో గ్రూపు 1 పరీక్ష ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా పరీక్ష నిర్వహించాలన్నారు. జిల్లాలో గ్రూపు 1 పరీక్ష నిర్వహణకు(93) కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 55వేల 692మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. రూట్ ఆఫీసర్లు, రీజనల్ కో ఆర్డినేటర్స్, చీఫ్ సూరింటెండెంట్స్ ఫ్లయింగ్స్ స్క్వాడ్ సిట్టింగ్ స్క్వాడ్, ఐడెంటిఫకేషన్ అధికారులు పరీక్ష నిర్వహణలో తమకు కేటాయించిన విధులు పూర్తి బాధ్యతతో నిర్వహించాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే అధికారులు సమన్వయంలో పనిచే యాలని, ఎలాం టి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రా నికి అభ్యర్థులను 9 గంటల నుండి 10 గంటల వరకు అనుమతించడం జరుగు తుందని, తరువాత వచ్చే వారిని అనుమతించరాదని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలను క్షేత్ర స్థాయిలో వెళ్లి పర్యవేక్షించాలని తెలిపారు. ఇన్విజిలేటర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఐడెంటిఫికేషన్ అధికారులు అభ్యర్థి యొక్క హాల్‌టికెట్, ఫోటోను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.పూర్తి బందోబస్తు మధ్య పరీక్ష నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌తో పాటు టిజిపిఎస్సి, రీజినల్ కో ఆర్డినేటర్ గిరిధర్, సైబరా బాద్ ఏసీపీ మురళి కృష్ణ సంబంధిత అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పార్కు స్థలం, కంచెను ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి


మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యకు ఫిర్యాదు చేసిన చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి,పాల్గొన్న వైస్‌చైర్మన్,పలువురు కౌన్సిలర్లు, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 7, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆస్థిని (పార్కు కంచెను) ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని, పోచారం మున్సిపల్ పరిధిలో ఉన్న ఆ పార్కు స్థలంను రక్షించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యకు పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి,వైస్‌చైర్మన్,పలువురు కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు జిల్లా పరిధిలోని పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్ చింతల రాజశేఖర్, నాయకులు నల్లవెల్లి శేఖర్, నరి కాశయ్యలు విచ్చేసి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యను కలిసి వారు ఫిర్యాదు చేశారు. పోచారం మున్సిపాల్టీలోని 3వ వార్డు (యంనంపేట్) పరిధిలో ఉన్న పార్కు స్థలంకు మున్సిపల్ నిధులతో ఏర్పాటు చేసిన కంచెను ధ్వంసం చేశారని, పార్కు స్థలంను కబ్జా చేయటానికి యత్నం జరుగుతుందని వారు వినతిపత్రం అంద (ఫిర్యాదు) జేశారు. ఈ సందర్భంగ చైర్మన్ కొండల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ రెడ్యానాయక్,స్థానిక కౌన్సిలర్ చింతల రాజశేఖర్‌లు మాట్లాడుతూ పోచారం మున్సిపాల్టీ పరిధిలోని 3వ వార్డు యంనంపేట్‌లో 1979లో శ్రీవేంకటేశ్వర కాలనీలో లే అవుట్ జరిగిందని, దీనిలో ప్రజా ప్రయోజనాల కోసం 8వేల చదరపు గజాల ఓపెన్ ఖాళీ స్థలంను వదిలేశారని, రెవెన్యూ అధికారులు 2018సంవత్సరంలో స్థానికంగ ఎలాంటి విచారణ జరపకుండ పట్టాదారు పాసుపుస్తకాలు తయారు చేశారని, (2ఎకరాల 27గుంటలు) ఆ భూమికి పట్టాదారు పాసుబుక్స్ జారీ అయినట్లు పేర్కొన్నారు. అయితే ఆ భూమి యజమానులు 2ఎకరాల 27గుంటల భూమిలో కాకుండ లేఅవుట్‌లో వదిలిన 8వేల చదరపు గజాల ఓపెన్ ఖాళీ స్థలాన్ని కబ్జాకు యత్నిస్తున్నారని, ఈ ఖాళీ స్థలంకు మున్సిపల్ నిధులు సుమారు 20లక్షల రూపాయలతో పార్కు స్థలంకు కంచెను ఏర్పాటు చేయగా ఆ కంచె ఫెన్సింగ్‌ను పూర్తిగ వారు ధ్వంసం చేశారని వెంటనే వారిపై చట్ట రీత్య చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌ను కోరటం జరిగిందన్నారు. ఈ విషయంపై పోచారం ఐటి కారిడార్ పోలీస్‌స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేశామని, కేసు నమోదు చేసినా అరెస్ట్ చేయలేదని వారు పేర్కొన్నారు. తరుచూ ఆ ఖాళీ స్థలం కంచెను ధ్వంసం చేయటంతో పాటు పనులు చేయటానికి ఇటాచ్‌లతో పనులు చేపట్టటానికి యత్నిస్తున్నారని, మున్సిపల్ సిబ్బందిని, ప్రజాప్రతినిధులను కూడ వారు భయబ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ విషయంపై పూర్తి స్థాయి విచారణ జరిపి పార్కు స్థలం కంచెను ధ్వంసం చేసిన సంబంధితులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆస్థిని కాపాడాలని మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్, కౌన్సిలర్, నాయకులు అదనపు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని (ఫిర్యాదును) అందజేసి కోరారు.

## తూంకుంటలో ప్రతి సోమవారం ప్రజావాణి : మున్సిపల్ కమిషనర్

**శామీర్‌పేట, జూన్ 7, ప్రభాతవార్త** తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో ఇక ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తూంకుంట మున్సిపల్ కమిషర్ ఆర్.వెంకట గోపాల్ తెలిపారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నాం 1గంట వరకు మున్సిపల్ ఆఫీస్‌లోని సమావేశ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ నెల 10న తూంకుంట మున్సిపల్ ఆఫీస్‌లో ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10గంటల నుంచి ప్రారంభం అవుతుందని కమిషనర్ వెంకట గోపాల్ తెలిపారు. తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసినందున యధావిధిగ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు కొనసాగించటానికి చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు తమ సమస్య లపై వినతిపత్రాలు, ఫిర్యాదులు ప్రజావాణిలో సోమవారం నుంచి (ప్రతి సోమవారం) ఇవ్వనున్నారు. ప్రజావాణికి సంబంధించి మున్సిపల్ అధికారులు తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

## మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**శామీర్‌పేట, జూన్ 7, ప్రభాతవార్త** బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ సిఎం కె.చంద్రశేఖర్‌రావును ఎర్రవల్లిలోని నివాసంకు శామీర్‌పేట మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, ఎస్.మోహన్‌రెడ్డిలు వెళ్లి మర్యాదపూర్వకంగ కలిశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం నుంచి బిఆర్ఎస్ నాయకులు ఎర్రవల్లిలోని నివాసం (ఫామ్‌హౌజ్)కు వెళ్లి మర్యాదపూర్వకంగ కలిశారు. వారితో పాటు నాయకులు ఎ.బిక్షపతిగౌడ్ పాల్గొన్నారు. అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల తరువాత మాజీ సిఎం కెసిఆర్‌ను శామీర్‌పేట మండల బిఆర్ఎస్ నాయకులు కలవటం చర్చనీయాంశంగ మారింది.


మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన శామీర్‌పేట మండల బిఆర్ఎస్ నాయకుల దృశ్యం


మహిమ మినిస్ట్రరిస్ హోమ్ ఫర్ బాయ్స్‌ను పరిశీలిస్తున్న న్యాయమూర్తి రమేష్

## మహిమ మినిస్ట్రరిస్ హోమ్ ఫర్ బాయ్స్‌ తనిఖీ

### -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రమేష్

**సంగారెడ్డి టౌన్, జూన్ 7, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని మహిమ మినిస్ట్రరిస్ హోమ్ ఫర్ బాయ్స్ హోంను శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి రమేష్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి భవాని చంద్ర సూచనల మేరకు తనిఖీ చేశారు. హోంలోని పరిసరాలను, పిల్లల వసతి గది, వంట గది, మరుగుదొడ్లు, స్నానపు గదులను పరిశీలించి పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని బాధ్యులకు సూచించారు. కార్యక్రమంలో హోమ్ నిర్వాహకులు భాగయ్య, పిల్లలు, సిబ్బంది ఉన్నారు.

## కంది అంగన్‌వాడిలో భేటి జన్మోస్తవ్


కంది అంగన్‌వాడిలో భేటి జన్మోస్తవ్‌ను జరుపుకుంటున్న దృశ్యం

**కంది, జూన్ 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కందిలోని అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం జిల్లా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో-భేటీ పడావోలో భాగంగా భేటీ జన్మోస్తవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల పేరుపై మొక్కలు నాటారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లింగ నిష్పత్తి సమానత్వ, మహిళ చట్టాల ఆడపిల్ల లా ప్రాముఖ్యత, విద్యను బాల్య వివామాల వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విశ్వనీత, మహిళా సాధికారత కేంద్రం కో-ఆర్డినేటర్ పల్లవి, మెడికల్ అధికారి రమామని, వైద్య సిబ్బంది, జెండర్ స్పెషలిస్ట్ విశాల, ఆశ వర్కర్లు, అంగన్‌వాడి టీచర్‌లు పాల్గొన్నారు.

## ఆగిన వెంతెన పనులు-అవస్థలు పడుతున్న ప్రజలు

### -పట్టించుకోని అధికారులు, పాలకులు


వంతెన నిర్మాణం పనులు ఆగిపోయిన దృశ్యం

**సిర్గాపూర్, జూన్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కిషన్ నాయక్ తండాకు వెళ్లే రోడ్డు మార్గంలో వాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పనులు మధ్యలోనే ఆగిపోయాయి. వంతెన నిర్మాణం పనులు ప్రారంభించి ఏడాదిన్నర అవుతున్నా అధికారులు నిర్మాణం పనులు పూర్తి చేయడంలో విఫలమవుతున్నారని, ఫలితంగా అటుగా వెళ్లే ప్రజలు పాట్లు పాడాల్సి వస్తోందని తండా వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కంగ్టి-నారాయణఖేడ్ ఆర్అండ్‌బి రహదారిలో కిషన్ నాయక్ తండాకు వెళ్లేందుకు లింకు రోడ్డు ఉందని, వంతెన పనులు అర్థాంతరంగా ఆగిపోవడంతో అటుగా వాహనాలపై వెళ్లే ఇబ్బందులు పడాల్సి వస్తోందని, సంబంధిత అధికారులు స్పందించి వంతెన నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజల రాకపోకలకు సౌకర్యాం కల్గేలా చూడాలని తండా వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## సిర్గాపూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయుల ప్రతిజ్ఞ


సిర్గాపూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు

**సిర్గాపూర్, జూన్ 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి బాట కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. బడి బయట ఉన్న బడీడు చిన్నారులందరిని బడిలో చేర్పించి విద్యా బుద్ధులు చెప్పేందుకు, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకంతను వెలికి తీసి నాణ్యమైన విద్య ద్వార విద్యార్థులు ఉన్నతులుగా ఎదిగేందుకు తమ వంతు కృషి చేస్తామని ఉపాధ్యాయులు సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, జూన్ 7 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్దబోయిన రాములు గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు, ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పిట్ల మహేష్, నాయకులు నారని ఎల్లం, కొట్టాల మహేష్‌లు ఉన్నారు.

## స్మశాన వాటికలో గుర్తు తెలియని మహిళ శవం

**పుల్కల్, జూన్ 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్కల్ గ్రామంలోని స్మశాన వాటికలో గుర్తు తెలియని మహిళ శవం (35 ఏవత్సరాలు)ను గుర్తించినట్లు పుల్‌కల్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం...గ్రామంలోని స్మశాన వాటిక గదిలో గుర్తు తెలియని మహిళ శవం ఉన్నట్లు తెలుసకుని పంచాయితి సబ్బందితో పంచాయితీ కార్యదర్శి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా కొన్ని రోజుల నుంచి మతిస్థిమిత్తం లేని మహిళ పల్కల్, మిన్పూర్, గంగులూర్ తదితర గ్రామాల్లో బిక్షాటన చేసుకుంటూ పుల్కల్ డంప్ యార్డు రేకుల షెడ్‌లో నివాసం ఉంటున్నట్లు గుర్తించారన్నారు. పంచాయితీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతి చెందిన మహిళను గుర్తిస్తే పుల్కల్ పోలీసు ఠాణాకు సమాచారం అందించాలని పోలీసులు వివరించారు.

## పిడుగుపాటుకు గురై యువకుడి మృతి

**దౌల్తాబాద్, జూన్ 7 ప్రభాతవార్త** పిడుగుపాటుకు గురై ఓయువకుడు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని నాగసారం గ్రామంలో చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి గ్రామస్థుల కథనం మేర కు.. శుక్రవా రం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకుతోడు ఉరుములు మెరుపులతో పెద్దపెద్ద శబ్దాలు రావడంతో సమీపంలో చెట్టుకింద నిలబడిన రాము(30) పిడుగు పాటుకు గురై మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు.

# ఐదేళ్ళలో అన్ని సర్వసభ్య సమావేశాలు విజయవంతం

### అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో మండలాన్ని అభివృద్ధి చేశాం : ఎంపిపి బాలేషంగౌడ్


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి బాలేషంగౌడ్

**జగదేవ్‌పూర్, జూన్ 7 (ప్రభాతవార్త):** గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించామని జగదేవ్‌పూర్ మండల ఎంపిపి బాలేషం గౌడ్, జెడ్‌పిటిసి వంటేరు సుధాకర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపిడిఓ యాదగిరి, ఎంపిపి బాలేషంగౌడ్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా వ్యవసాయాధికారి యు.వసంతరావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను ప్రగతి నివేదిక ద్వారా చదివి వినిపించారు. తదనంతరం వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా చేపట్టిన పనుల వివరాలను వెల్లడించారు. అనంతరం ఎంపిపి బాలేషంగౌడ్, వైస్ ఎంపిపిలు సుధాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో మండలంలోని ప్రతి గ్రామంలో సర్పంచ్‌ల, ఎంపిటిసిల, అధికారుల సహకారంతో అభివృద్ధి చేశామని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం వర్షాకాలం అయినందున ప్రజలకు సీజనల్ వ్యాధులు సోకకుండా గ్రామాల్లో అధికారులు ఎప్పటికప్పుడు పారిశుధ్యంపై చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించేలా ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు చొరవ చూపాలని అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశాలు ఎలాంటి విమర్శలకు తావులేకుండా ఎంపిటిసిల పరస్పర సహకారంతో సమాలోచనలతో అభివృద్ధికి కృషి చేశామని, తమకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణమోహన్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఎంపిటిసిలు కవిత శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మహేష్, మాసూరి కావ్య దర్గయ్య, కారింగుల కిరణ్‌గౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, పంచాయతీరాజ్ ఏఈ దేవయ్య, వివిధ శాఖల అధికారులు, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్‌వర్మ, సూపరిండెంట్ ఇప్ప ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ మదార్, జూనియర్ అసిస్టెంట్ అనిత, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు


పాపన్నపేటలో ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**పాపన్నపేట, జూన్ 7, ప్రభాతవార్త:** కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నరేష్, వ్యవసాయ అధికారి క్రిష్ణలు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ, ఏఓలు మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు విధిగా రశీదును అందుకోవాలని, పంట దిగుబడి వచ్చే వరకు రశీదును తమ వంత అంటిపెట్టుకోవాలని రైతులకు సూచించారు. దుకానంలో విత్తన కొనుగోలు క్రయ, విక్రయాలను రిజిష్టారులో విధిగా నమోదు చేయాలని దుకాణాల నిర్వాహకులకు సూచించారు. రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని డీలర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు జనార్ధన్, డీలర్లు ఉన్నారు.

## బడిబయట పిల్లలను బడిలో చేర్పాంచాలి

### -పోషకులకు ఎంఈఓ నీలకంఠం సూచన


సమావేశంలో మాట్లాడుతున్న ఏఈఓ నీలకంఠం

**పాపన్నపేట, జూన్ 7, ప్రభాతవార్త:** బడి బయట పిల్లలను బడిలో చేర్పించాల్సన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపిడిఓ సుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ బడీడు బాలబాలికలు పాఠశాలలోనే ఉండాలని, బాలకార్మికులుగా మారిస్తే సంబంధీకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు, ఎస్ఐ నరేష్‌లు మాట్లాడుతూ బాలనయం ఆటపాటలతో, చదువులతో గడపాలని, ఆర్థిక సంపాదన పనుల కోసం కాదని, తల్లిదండ్రులు అందుకు తమ వంతు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంఈఓ నీలకంఠం మాట్లాడుతూ బడీడు కన్నా ముందు పిల్లలను అంగన్‌వాడి కేంద్రాలకు పంపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, 2 జత ఏకరూప యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం అందిస్తాదరన్నారు. అమ్మ బడి కమిటీలు చురుకైన పాత్ర పోషించాలని పిలుపు నిచ్చారు. వారం రోజుల పాటు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని విజయం వంతం చేయాలని వినతి చేశారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### ఎంపీపీ మంజూల,జడ్పీటీసీ మేఘమాల



మాట్లాడుతున్న ఎంపీపీ మంజూల,జడ్పీటీసీ మేఘమాల

**కొల్చారం,జూన్ 7,ప్రభాతవార్త:** వర్షాకాల సీజన్ ప్రారంభం అయి, వ్యవసాయ పనులు ప్రారంభం అవుతాయి కాబట్టి, రైతులకు విత్తనాలు,ఎరువులను అందుబాటులో ఉంచి ఇబ్బందులు రాకుండా చూడాలని కొల్చారం ఎంపీపీ మంజూల కాశీనాథ్, జడ్పీటీసీ మేఘమాల సంతోష్, ఎంపీడీవో లక్ష్మీ నర్సింలు, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డిలు అన్నారు. శుక్రవారం నాడు కొల్చారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ మంజూల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హజరైన వివిధ శాఖల అధికారులు తమ నివేదికను సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంజూల, జడ్పీటీసీ మేఘమాల మాట్లాడుతూ ఇన్ని రోజులు తమకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయి వ్యవసాయ పనులు ప్రారంభం అవుతాయి కాబట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడివో లక్ష్మీ నర్సింలు, మండల ప్రజాప్రసాద్, సూపర్ విఠల్ నాయక్, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, ఎంపీటీసీలు ఆరుట్ల ఎల్లయ్య, సామల మమతా యాదగిరి, సాయిని భాగ్యలక్ష్మీ సిద్దిరాములు, ఉదయ వేమారెడ్డి, లలిత రామచంద్ర నాయక్, కప్షన్ నెంబర్ మౌలానాసబప్, కొల్చారం ప్రాథమిక ఆరోగ్యం కేంద్ర వైద్యులు రమేష్ నాయక్, రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు హర్షిత, మండల విద్యుత్ హైమద్ అలీ, ఏఈలు ఇర్ఫాన్, శ్రీకాంత్, మండల వ్యవసాయాధికారి శ్వేత కుమారి, మండల పశు వైద్యాదికారి ఫరీనా ఫాతిమా, ఏపీవో మహిపాల్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ నరసమ్మ, ఐకెపి సీసీ వెంకటేశం, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, ఉద్యానవన ఏఈ వందన, ఎంఈవో సిబ్బంది బొజ్జా సంపత్ పాల్గొన్నారు.

## అధిక ధరలకు విత్తనాలు అమ్మితే కేసులు

**చేవెళ్ల, జూన్ 7 ప్రబాతవార్త :** అధిక ధరలకు విత్తనాలు అమ్ముతున్న ఫర్టిలైజర్ దుకాణం యాజమానిపై చేవెళ్ల పోలీస్‌లు కేసు నమోదు చేశారు. పూర్తి వివరాలు చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండల పరిధిలోని ఎన్కెపల్లి చౌరస్తాలో ఉన్న శ్రీసాయి ఫర్టిలైజర్ దుకాణం యాజమాని ఈగ లక్ష్మారెడ్డి తన షాపులో ఉన్న పత్తి విత్తనాలను ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.860 బదులుగా అధిక ధర రూ.1200లకు అమ్ముతున్నట్లు చేవెళ్ల ఏవో తులసికి, శ్రీసాయి ఎజెన్సిపై చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేయగా దాదాపు 120 పత్తి, విత్తన, ప్యాకెట్లు అధిక ధరకు రైతులకు అమ్మినట్లు బిల్లులతో పాటు అధారాలు లభించాయన్నారు. దీంతో షాపు యాజమాని ఈగ లక్ష్మారెడ్డిపై కేసు నమోదు చేశామన్నారు.

## నారాయణఖేడ్‌లో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ


విజయోత్సవలో జహీరాబాద్ ఎంపీ సురేష్‌శెట్కార్ ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జూన్ 7 ప్రభాతవార్త:** జహీరాబాద్ పార్లమెంట్‌కు నూతనంగా ఎన్నుకోబడిన ఎంపీ సురేష్‌కుమార్ శెట్కార్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నారాయణఖేడ్ జంట గ్రామమైన మంగల్‌పేటలో గల భవాని మందిరంలో జహీరాబాద్ ఎంపీ సురేష్‌శె ట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సభ్యులు నగేష్‌శెట్కార్ తదితరులు భవానీ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడి నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని భాణ సంచాలు సంచాలు పేలుస్తూ భజా భజంత్రీలతోఆట పాటలు ఆడుతూ ఆనందోత్సవాల మధ్య చిన్నలు, పెద్దలు, నృత్యాలు చేస్తూ ముందుకు ర్యాలీగి సాగి సంబురాలు జరుపుకున్నారు. భవానీ మందిరం నుంచి ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ రాజీవ్ చౌరస్తా వరకు సాగింది. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్‌కు నూతనంగా ఎన్నుకోబడినఎంపీ సురేష్‌శెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డిలు మాట్లాడుతూ జహీరాబాద్ గడ్డ కాంగ్రెస్ పార్టీ కి అడ్డని అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు కంచుకోటగా ఉండేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ సురేష్‌శెట్కాకు భారీ మెజార్టీతో ఎంతో కష్టపడి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గెలిపించడంతో ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలిపారు. నారాయణఖేడ్ నియోజకవర్గానికి రాబోయే రోజుల్లో పరిశ్రమలు తెచ్చి నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. బిజేపీ పార్టీ నాయకులు ఓట్లు దండుకునేందుకు ఎన్నికల్లోకి వచ్చారు కాని అభివృద్ధి చేయడానికి మాత్రం రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పని చేసి మండలాన్ని ఆదర్శంగా నిలుపాలి : ఎంపిపి కీర్తన కిషన్


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కీర్తన కిషన్

**కొమురవెల్లి, జూన్ 7, ప్రభాతవార్త :** అధికారులు సమన్వయంతో పని చేస్తూ మండలాన్ని అదర్శంగా నిలపడంతో పాటు రానున్న వర్షాకాలంలో వైద్యాధికారులు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిపి తలారీ కీర్తన కిషన్ అన్నారు. ఎంపిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో అమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో పరిశుభ్రతను పాటించేలా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు సరిపడా తాగునీరు అందించాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు రైతులకు విత్తనాలు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. సమావేశంలో ఎంపిడివో కుమారస్వామి, వైస్ ఎంపిపి రాజేందర్‌రెడ్డి, ఎంపిటిసిలు సాయిమల్లు, కవిత, కనకరాజు, రాజమణి, శ్రీనివాస్, ఎంపీవో మంజుల, సూపరింటెండెంట్ రాంప్రసాద్, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల బంగారు భవిష్యత్ కోసం.. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

### టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు : తిరుపతిరెడ్డి



బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జూన్ 7, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు జి.తిరుపతిరెడ్డి అన్నారు. జయశంకర్ బడిబాట కార యక్రమంలో భాగంగా ప్రభుత్వ నూతనోన్నత పాఠశాల ఉపాధ్యాయ బృ ందంతో కలిసి హనుమాన్‌నగర్, గుండ్లచెరువులో బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, ఉచిత యూనిఫాంలు, పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఎన్‌సిసి, క్రీడలు అందుబాటులో ఉంటాయన్నారు. పిల్లల బంగారు భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో గీతాదేవి, వెంకటరమణ, రవీందర్‌రెడ్డి, దుర్గయ్య, శ్రీదేవి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పద్మ, తిర్మల్‌రెడ్డి, లలిత, మల్లేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి మాటలు సరైనవి కావు

### -బిజెపి అభ్యర్థి గెలుపునకు హరీష్‌రావు కారణమని చెప్పడం హాస్యాస్పదం

### -మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, జూన్ 7 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు గెలుపు కొరకు హరీష్‌రావు కారణమని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి డికె.అరుణ గెలువడం జరిగిందని, దానికి రేవంత్‌రెడ్డి దగ్గర ఉండి బిజెపికి ఓటు వేయించారా అని రేవంత్‌రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. మల్కాజిగిరిలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌ను ఎవరు గెలిపించారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఓట్లు అన్నీ బిజెపికి వేస్తేనే వారు గెలిచారా అని అన్నారు. బాధ్యతగల హోదాలో ఉండి ఆలోచించకుండా మాట్లాడవద్దని హితవు పలికారు. బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు తెలంగాణ రాష్ట్ర గళాన్ని పార్లమెంట్‌లో వినిపించే దమ్ము లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసమే పుట్టినటువంటి పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చేసింది, అవినీతి లేకుండా పథకాలు అందించింది బిఆర్ఎస్ పార్టీ అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రాజెక్టుల పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో 170 కోట్ల నిధులను గత ప్రభుత్వం మంజూరు చేసింది కానీ ప్రస్తుత ప్రభుత్వం నిధులను వెనక్కి తీసుకుందని, వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గ ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గజ్వేల్ జెడ్‌పిటిసి పంగ మల్లేశం, స్థానిక కౌన్సిలర్లు బొగ్గుల చందు, అత్తెల్లి రవి, వంటేరు గోపాల్‌రెడ్డి, ఉప్పల మెట్టయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, యువజన విభాగం అధ్యక్షుడు స్వామిచారి, నాయకులు మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, కల్యాణ్‌కార్ నర్సింగరావు, బొల్లారం ఎల్లయ్య, భూపాల్‌రెడ్డి, పొన్నాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంను ముట్టడించిన డబుల్ బెడ్‌రూం బాధితులు


మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలుపున్న డబుల్ బెడ్‌రూం బాధితులు

**గజ్వేల్, జూన్ 7 (ప్రభాతవార్త):** గత బిఆర్ఎస్ ప్రభుత్వం 1250 మంది నిరుపేదలకు లక్కీడ్రా ద్వారా అధికారులు డబుల్ బెడ్‌రూం ఇళ్ళను కేటాయించడం జరిగింది. లక్కీ డ్రా తీసి సుమారు సంవత్సరం కావస్తున్నా లబ్ధిదారులకు ఇళ్ళను కేటాయించకపోవడంతో విసుగుచెందిన లబ్ధిదారులు శుక్రవారం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేటాయించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ళలో మల్లన్నసాగర్ భూనిర్వాసితులు ప్యాకేజీ రానందు వల్ల అందులోనే ఉన్నారని, అధికారులు వారిని ఖాళీ చేయించకపోవడంతో పలుమార్లు ఉన్నతాధికారులకు వినతిపత్రం అందించినా లాభంలేకుండా పోయిందన్నారు. గతంలో సైతం రెండుమూడు సార్లు జిల్లా కలెక్టర్‌ను కలిసినట్లు తెలిపారు. గత రెండు నెలల క్రితం అంబేద్కర్ చౌరస్తా వద్ద పెద్దఎత్తున నిరసన తెలిపే క్రమంలో ఆర్డీఓ వచ్చి నెల రోజుల్లో మీ సమస్య పరిష్కరిస్తానని చెప్పి ఇప్పటి వరకు పరిష్కరించలేదన్నారు. గత 20 సంవత్సరాల నుండి ఇళ్ళు లేక ఇంటి కిరాయిలు కట్టలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామన్నారు. ఎవరైనా అకస్మాత్తుగా చనిపోతే అద్దె ఇళ్ళలో అంత్యక్రియలు చేయనివ్వడంలేదని వాపోయారు. గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్ళను లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గజ్వేల్ సిఐ సైదా జోక్యం చేసుకొని బాధితులకు నచ్చజెప్పి నాలుగు రోజుల్లో జిల్లా కలెక్టర్‌తో కలిపించి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 7, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణ శివారులోని బీసీ కాలనీ ప్రాంతంలోని గుట్టపైన శుక్రవారం నాడు గుర్తుతెలియని మృతదేహం కలకలం రేపింది. కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న రామాయంపేట ఎస్ఐ రంజిత్ కుళ్లిపోయిన మృతదేహాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. మృతుడి ఒంటిపై బ్లాక్ జీన్స్ ప్యాంట్, ఆరెంజ్ కలర్ షర్ట్ ధరించి ఉన్నట్లు పోలీసుల తెలిపారు. ఎవరైనా గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డిని సన్మానించిన పల్లె రామచందర్‌గౌడ్

**రామాయంపేట, జూన్ 7, ప్రభాతవార్త :** భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్యామల కిరణ్‌కుమార్‌రెడ్డిని శుక్రవారం నాడు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. గాంధీభవన్లో జరిగిన టీపీసీసీ అధికార ప్రతినిధుల సమావేశంలో రామాయంపేట మాజీ సర్పంచ్, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డిని రామచంద్రగౌడ్ సన్మానించారు. ఎంపీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కార్యకర్తల కృషి అభినందనీయమని సమావేశంలో పలువురు కొనియాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మెన్ రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

## సహకారం అభినందనీయం

**చిన్నశంకరంపేట,జూన్ 7,ప్రభాతవార్త:** మండల పరిధి గజగట్లపల్లి గ్రామానికి వికలాంగుడు వర్షిత్, ఖాజాపూర్ తండాకు చెందిన దివ్యాంగుడు అశోక్‌కు భార్గవ్ ఆర్యన్ వి మెక్ఏ చేంజ్ ఫౌండేషన్ భాగ్యనగరం వారి సహకారంతో సానీక్ష ఫౌండేషన్ చైర్మన్ శివ విల్ చైర్లను శుక్రవారం నాడు వారికి అందించాడు. ఈ కార్యక్రమంలో సురేష్, సాయిబాబ, యాదగిరి, మదు, మహేష్, భాను,సూర్యప్రకాష్, రాకేష్, తదితరులు పాల్గోన్నారు.


గజగట్లపల్లిలో వికలాంగుడు వర్షిత్‌కు వీల్‌చైర్‌ను అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

# డ్రోన్లతో జిఐఎస్ సర్వే..
# పక్కాగా భవనాల లెక్కింపు

**-పూర్తి ప్రాపర్టీ ట్యాక్స్‌ను రాబట్టేలా జిహెచ్ఎంసి ప్లాన్ -భవనాలు ,ఆస్తుల సమగ్ర సర్వేకు నిర్ణయం ..**

**-సర్వే బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగింత - ఏడాదిన్నరలో 20లక్షల ఇండ్లు సర్వే చేసేలా టార్గెట్**



**హైదరాబాద్,జూన్ 7,(ప్రభాతవార్త):**
నగరంలోని చాలామంది వినియోగదారులకు ఆస్తి, నీరు,ఇతర పన్నులను తక్కువ చేసుకోవడానికి తమ ప్రాపర్టీని తక్కువగా చూపుతున్నారు. ఈనేపథ్యంలో ప్రాపర్టీ తక్కువ చేసి చూపించి ట్యాక్స్ ఎగవేస్తున్న వారిపై జీహెచ్ఎంసీ ఫోకస్ పెట్టింది. వారి నుంచి పూర్తి స్థాయిలో ట్యాక్స్ వసూలు చేసేందుకు భవనాల సమగ్ర సర్వే చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఈనేపథ్యంలో అలాంటి డిఫాల్టర్‌ను ట్రాకింగ్ చేయడానికి జియో ఇన్ఫర్మేషన్ సర్వే (జిఐఎస్ )ఆధారిత సర్వే చేపట్టడానికి సిద్ధమైంది. ఈప్రాజెక్ట్‌లో భాగంగా ప్రతి ప్లాట్ డ్రోన్‌ల ద్వారా సర్వే చేసి పూర్తిస్థాయిలో పన్ను వసూలు చేయనున్నారు. ముఖ్యంగా భవనం సరిహద్దులను తెలుసుకోవడానికి సిటిజన్ సెంట్రిక్ సర్వీస్‌లకు ఉపగ్రహ డేటా, డ్రోన్‌లను ఉపయోగించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈపనిని చేపట్టేందుకు నియో జియో ఏజెన్సీకి రెండేళ్లపాటు బాధ్యతలు అప్పగించింది. ఈసర్వేను ఏడాదిన్నరలో 20లక్షల భవనాలను సర్వే చేసేలా ఏజెన్సీకి టార్గెట్ పెట్టారు.

**సర్వే రిపోర్టు అందగానే ..**

సర్వే చేసిన డేటాను ఏరోజుకారోజు సంబంధిత సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు అందించేలా ప్లాన్ చేస్తున్నారు. ఈవిషయంపై రిపోర్టు అందగానే సర్కిల్ స్థాయి అధికారులు భవనం విస్తీర్ణంలో మార్పు ఉంటే వెంటనే వాటి అసెస్మెంట్‌లో విస్తీర్ణాన్ని మార్చి జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం రెండున్నర ఏళ్ల ప్రాపర్టీ ట్యాక్స్‌ను వెంటనే వసూలు చేయనున్నారు. ఇలాంటి సర్వే ఇప్పటికే మహారాష్ట్ర లోని బృహన్ ముంబై కార్పొరేషన్ అమలు చేస్తుంది. జీహెచ్ఎంసీ అధికారులు కొందరు అక్కడి పనితీరుపై ఇదివరకే పరిశీలించి వచ్చారు.

**పెరుగుతున్న ట్యాక్స్ కలెక్షన్..**

బల్దియా ప్రాపర్టీ ట్యాక్స్ ఏటా పెరుగుతూ వస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2వేలకోట్ల టార్గెట్ పెట్టుకోగా.. రూ.1915 వసూలైంది. గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో కమర్షియల్, రెసిడెన్షియల్ భవనాల నిర్మాణం జోరుగా సాగుతుంది. అయితే ట్యాక్స్ ఎగ్గొట్టేందుకు కొందరు విస్తీర్ణాన్ని తక్కువగా చూపిస్తుండగా ..మరికొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇలాంటి వాటికి జిఐఎస్ సర్వేద్వారా చెక్‌పెట్టాలని యోచిస్తున్నారు. సర్వే అనంతరం బల్దియాకు ఏటా రూ.2500కోట్లు ఆస్తి పన్నుపద్దే అవకాశం ఉన్నట్లు పలువురు అధికారులు తెలుపుతున్నారు.

# నేడు చేప ప్రసాదం పంపిణీ

**-రెండ్రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు**

**-కట్టుదిట్టమైన పార్కింగ్ ఏర్పాట్లు**

**హైదరాబాద్, జూన్ 07, ప్రభాతవార్త:**
ఆస్థమా వంటి స్వాశ సమస్యలతో బాధపడే వారికోసం చేప మందు ప్రసాదం పంపిణీ జరుగుతున్న సందర్భంగా నగరంలో రెండు రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ నగర ట్రాఫిక్ అడిషనల్ కమీషనర్ కె.ప్రసన్నకుమార్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వద్ద ఈ నెల 8, 9వ తేదీలైన శనివారం, ఆదివారం ట్రాఫిక్ నిబంధనలను అమలులో ఉంటాయని చెప్పారు. జనం రద్దీ భారీగా ఉండడం వల్ల ట్రాఫిక్ జామ్ అవ్వకుండా గృహకల్ప, గగన్ విహార్, చంద్రవిహార్ ప్రాంతాలలో క్రమబద్ధంగా పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చేపప్రసాదానికి వచ్చే వారిని మినహాయించి, నాంపల్లి మీదుగా వెళ్ళే సాధారణ జనాలను ఎగ్జిబిషన్ గ్రౌండు వైపు కాకుండా దారుసలం, ఏక్ మినార్ ప్రాంతాలకు మళ్ళిస్తారు. ఫోర్ వీలర్ వాహనాలైన కారు, వ్యానులలోనూ, ద్విచక్రవాహనాలపైనా, ఆటోల్లోనూ చేప ప్రసాదం కొరకు వచ్చే వారు తమకు కేటాయించిన చోట్లలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాలని, అనంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్ 2వ నెంబర్ గేటులోకి నడక దారిలో వెళ్ళాలని ఉత్తరువులో పేర్కొన్నారు. చేప ప్రసాదానికి బస్సులలో వచ్చిన జనాలు గాంధీ భవన్, గృహకల్ప బస్‌స్టాప్‌లలో దిగి గేట్ నెంబర్ 2కి నడక మార్గం గుండా రావలసి ఉంటుందని తెలిపారు. ఎంజే మార్కెట్ నుంచి వచ్చే విఐపి కార్ పాసులు ఉన్న వారు అజంతా గేటు, గాంధీ భవన్ మీదుగా గేట్ నెంబర్ 1 నుంచి సీడబల్యూసీ గేటుకు అటుగా విఐపీ గేటులోకి రావలసి ఉంటుందన్నారు. నాంపల్లి, పొట్టి శ్రీరాములు నగర్ నుంచి వచ్చే విఐపి కార్ పాసులు ఉన్న వారు గాంధీ భవన్ మీదుగా ఎగ్జిబిషన్ గ్రౌండ్ 1వ నెంబర్ గేటు నుంచి సీడబల్యూసీ గేటు మీదుగా విఐపీ గేటులోకి వచ్చేలా సూచించారు. వీరి వాహనాలను విఐపి పార్కింగ్ ఏరియాలో పెట్టే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఎంజే మార్కెట్ నుంచి వచ్చే ద్విచక్రవాహనదారులు మనోరంజన్ కాంప్లెక్స్‌లో తమ వాహనాలను పార్కింగ్ చేసుకునే ఏర్పాటు చేశారు. నాంపల్లి నుంచి వచ్చే ద్విచక్రవాహనదారులు గృహకల్ప నుంచి బీజేపీ ఆఫీస్ వరకూ రోడ్డుకి ఎడంపక్క తమ వాహనాలను పార్క్ చేసే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా చేప ప్రసాదానికి వచ్చే ఆటోలకు జువనైల్ కోర్టు, ఎక్సైజ్ ఆఫీసు వద్ద పార్కింగ్ లాట్ కేటాయించామన్నారు. ప్రభుత్వవాహనాలన్నీ కూడా నాంపల్లి ఎంఎఎం మహిళా జూనియర్ కళాశాలలో పార్క్ చేసుకోవాలన్నారు. చేపలను తీసుకువచ్చే వాటర్ ట్యాంకర్లని, మంచినీళ్ళ ట్యాంకర్లనీ, ఆహార పార్శిళ్ళు తీసుకువచ్చే వాలంటరీ సంస్థల సిబ్బందినీ ఎగ్జిబిషన్ మూడో నెంబరు గేటు నుంచి ప్రవేశించేలా చూసుకోవాలన్నారు. ఈ రెండు రోజుల పాటు ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలకు లోబడి నగర ట్రాఫిక్ పోలీసులకు సహకరించవలసినదిగా అదనపు కమీషనర్ కోరారు. అత్యవసర పరిస్థితులలో 9 0 1 0 2 0 3 6 2 6 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ప్రకటనలో తెలియజేశారు.



సమావేశంలో బందోబస్తు వివరాలను వెల్లడిస్తున్న పోలీసు అధికారి

## భవనంపై నుంచి దూకి యువకుడి మృతి

**తార్నాక, జూన్ 7 ప్రభాతవార్త :** అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి ఇంటి మూడో అంతస్థుపై నుంచి దూకి మృతి చెందిన విషాధకర సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం. లాలాపేట్‌కు చెందిన వినోద్‌కుమార్ అలియాస్ విన్ని(32) భార్య భాగ్యలక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గ్లాస్ ఫిట్టింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇదిలా ఉండగా రాత్రి లాలాపేట్ ఇందిరానగర్ లోని ఓ భవనం మూడో అంతస్తుపై నుంచి అనుమానాస్పదస్థితిలో దూకాడు. దీంతో స్థానికుల సమాచారంతో కుటుంభ సభ్యులు అతనిని వెంటనే ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించేందుకు సికింద్రాబాద్ వెళ్లుతుండగా మార్గ మధ్యలోనే వినోథ్‌కుమార్ మృతి చెందాడు. కాగా స్థానికులు మాత్రం మృతుడు చనిపోయిన ఇంట్లో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ధాడి చేయడంతో భయపడి కొందరు పారిపోయారు. వారి వెంటనే ఉన్న వినోద్ కుమార్ కూడా భయపడిపోయాడు. అకస్మాత్తుగా భవనంపై నుంచి పారిపోయేందుకు యత్నించి పై నుంచి దూకాడని పేర్కొన్నారు. మృతుడి సోదరుడు మాత్రం తనకు మృతిపై అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదు చేయడంతో లాలాగూడ పోలీసులు 174 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. పిఎంఈ వచ్చిన తరువాత కేసు విషయం తెలుస్తుందని ఇన్స్‌పెక్టర్ పేర్కొన్నారు. కాగా మృతి చెందిన ఇంట్లో ఎవరు లేకుండా ఇంటికి తాళాలు వేసి వెళ్లిపోయారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇంటి ముందు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉన్నారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి..

**పేట్ బషీరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త**
భవనం బయట వెల్‌వేషన్‌కు పేయింటింగ్ వేస్తున్న క్రమంలో కిరాణషాప్ ప్రకటన బోర్డుకు ఉండే కరెంటు తీగ తగిలి ప్రమాదవశాత్తు ఓ పెయింటింగ్ కార్మికుడు మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా మద్దెల్‌వాయి గ్రామానికి చెందిన సీపతి పరువయ్య (46) గత కొన్నెళ్ల కిందట తన భార్య కళావతితో పాటు ఇద్దరు ఆడపిల్లలతో కలిసి నగరానికి వలస వచ్చి చింతల్ పద్మానగర్ ఫేస్2లో నివాసం ఉంటూ పెయింటింగ్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోశించుకుంటున్నాడు. రోజువారి పనిలో భాగంగా శుక్రవారం పద్మానగర్ ఫేస్2 రింగ్‌రోడ్ సమీపంలో ఓ ఇంటి బయట రేయిలింగ్‌కు పేయింటింగ్ వేస్తుండగా ఇంటి రేలింగ్ కింద కిరాణషాప్కఉ ఉన్న ప్రకటనబోర్డు విద్యుత్ వెరు తగిలి కరెంట్ షాక్‌కు గురై కిందపడ్డాడు. స్థానికులు హుటాహుటీన పేట్ బషీరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు. మృతుడి కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నారు.

## బంజారాహిల్స్‌లో 70తులాల బంగారం చోరీ

**హైదరాబాద్, జూన్ 07, ప్రభాతవార్త:** 70 తులాల బంగారం చోరీకి గురైన ఘటన నగరంలోని బంజారాహిల్స్ ప్రాంతంలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే, బంజారాహిల్స్ రోడ్ నెం.8లో నివాసముంటున్న గోపాల్‌దాస్ అగర్వాల్ అనే వస్త్ర వ్యాపారి కుటుంబీకులు తాము కొన్న బంగారు బిస్కెట్లతో 70 తులాల బంగారు ఆభరణాలను ప్రత్యేకంగా చేయించి నెల రోజుల క్రితం అలమారాలో భద్రపరిచారు. కాగా శుక్రవారం తమ ఫ్యామిలీ ఫంక్షన్‌కు వెళ్ళే క్రమంలో అల్మారాని తెరిచి చూడగా ఆభరణాలు కనిపించలేదు. నెల రోజుల క్రితం పెట్టిన విలువైన ఆభరణాలు కనిపించకపోయేసరికి కుటుంబీకులు ఆందోళన చెందగా, వ్యాపారి గోపాల్‌దాస్ బంజారా హిల్స్ పోలీసులను ఆశ్రయించగా రంగంలోకి దిగిన పోలీసులు, ప్రాథమిక దర్యాప్తులో భాగంగా ఇంట్లో పని చేస్తున్న సర్వెంట్లను విచారిస్తున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఒకేరోజు నలుగురు అదృశ్యం

**-హైదరాబాద్‌లో మిస్సింగ్ కేసుల కలకలం**

**-రంగంలోకి దిగిన పోలీసులు**



**హైదరాబాద్, జూన్ 07, ప్రభాతవార్త:**
నగరంలో ఒకేరోజు నాలుగు మిస్సింగ్ కేసులు నమోదవ్వడంతో పోలీసులకు సవాల్‌గా మారింది. వేరు వేరు ప్రాంతాల్లో నలుగురు అదృశ్యమవడంతో వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. తప్పిపోయిన వారిలో ఇద్దరు బాలురు, ఒక యువతి, ఒక నవ వధువు ఉన్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే, జగద్గిరి గుట్టలో రోషన్ అనే పదేళ్ళ బాలుడు అదృశ్యమయ్యాడు. ఇంటి బయట ఆడుకోవడానికి వెళ్ళి కనిపించకుండా పోయాడు. ఎంత సేపటికీ రోషన్ రాకపోవడంతో, బయటకు వెళ్ళి చూడగా బాలుడు కనిపించలేదు. దాంతో తమ ఇంటి సమీప ప్రాంతాల్లో వెతికినా ఫలితం దక్కలేదు. చుట్టు ప్రక్కల వెతికినా, ఎవరూ ఆ బాలుడిని చూడలేదన్నారు. దాంతో కంగారు పడ్డ బాలుడి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించగా, వారు రంగంలోకి దిగారు. గాలింపు చర్యల్లో భాగంగా బాలుడు ధర్మవరం రైల్వేస్టేషన్‌లో ఉన్నట్లు గుర్తించారు. రోషన్‌ను ఎవరైనా తీసుకువెళ్ళారా, లేర తానే ఇంటి నుంచి పారిపోయాడా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. మరో సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏపీహెచ్‌బీ కాలనీలో జరిగింది. తల్లి మందలించిందని కృతిక్ కళ్యాణ్ అనే పదేళ్ళ బాలుడు సైకిల్ తీసుకుని ఇంటినుంచి బయటకు వెళ్ళి కనిపించకుండా పోయాడు. విషయం బయటకు పొక్కడంతో కాలనీ వాసులు భయాందోళనకు గురయ్యారు. దాంతో బాలుడి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాలుడికోసం గాలింపు చర్యలు చేపట్టారు.యువతి అదృశ్యమయిన మరో ఘటన సూరారం ప్రాంతంలో చోటుచేసుకుంది. పార్వతి అనే యువతి కనిపించకుండా పోవడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. దాంతో ఆమె తల్లిదండ్రులు తమ ఇంటి చుట్టు ప్రక్కల, బంధువులు, సన్నిహితుల ఇళ్ళలో వెతికినా ఫలితం లేకపోయింది. దాంతో వారు స్థానిక పోలీసులను ఆశ్రయించడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇటువంటి ఘటనే మరోటి వెలుగులోకి వచ్చింది. పెళ్ళైన రెండు నెలలకే నవ వధువు కనిపించకుండా పోయిన ఘటన సైదాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సైదాబాద్ ఖాజాభాగ్ ప్రాంతంలో ఉండే ముదావత్ సంతోష్‌కి అనిత అనే యువతితో మార్చిలో వివాహమైంది. తాజాగా సంతోష్ ఎప్పటిలాగే ఆఫీసుకి వెళ్ళాడు. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి చూస్తే అతడి భార్య కనిపించలేదు. ఎంత సేపటికీ అనిత ఇంటికి రాకపోవడంతో, బయటకు వచ్చిన సంతోష్ చుట్టు ప్రక్కల, బంధువుల ఇళ్ళలో వెతికినా ఆమె ఆచూ కీ లభించలేదు. దాంతో సంతోష్ కుటుంబ సభ్యలతో కలిసి సైదాబాద్ పోలీసులను ఆశ్రయించగా, కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టా రు. ఈ నాలుగు కేసులనూ వివిధ కోణాలలో దర్యాప్తు చేస్తున్న నగర పోలీసులు, సిసి టివి ఫుట్టేజ్ సాయంతో తప్పిపోయినవారి కదలికలను గమనిస్తున్నారు.

## దేశవ్యాప్తంగా కులగణన జరిగేలా టిడిపి చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్, జూన్ 7,(ప్రభాతవార్త):**
కేంద్రంలో నూతనంగా ఏర్పడుతున్న ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న టిడిపి దేశవ్యాప్తంగా కులగణన జరిగేవిధంగా కూటమితో మాట్లాడి చర్యలు తీసుకోవాలని బిసిసంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి కులగణనను ప్రకటించి నందుకు జెడియు, రామ్‌విలాస్ పాశ్వాన్ పార్టీలను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో బిసికులగణన ప్రధాన ఎజెండగా కేంద్ర రాష్ట్రాల్లో అనూహ్య ఫలితాలు పొందినందున రాష్ట్రంలో సంపూర్ణ కులగణన జరిపిన , దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచా కనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్నారు. అలాగే మారి న రాజకీయ పరిస్థితులల్లో చంద్రబాబు కేంద్ర రాజకీయాల్లో కీలక బిడువైన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుపై ఆయన తన తీవ్ర మనోవేదనను తెలిపారు. చంద్రబాబు, వైఎస్‌లు కీలక పాత్ర పోషించిన సందర్భాల్లో తెలంగాణ ,అస్తిత్వం, స్వయం శక్తులు కోల్పోయిన సంఘటలను ఉదహరించారు. దొరలు, పటేళ్లు, పట్వారీలు అధికారంలో ఉన్నంత కాలం ఈ ప్రమాదాలు బానిసబ కులకు అనివార్యం ఉన్నాయని ఈసందర్భంగా ఓబిసీలు సొంత రాజకీయ శక్తిగా ఎదిగితే తప్పా విముక్తి ఉండదనే విషయాన్ని గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించేందుకు ఈనెల 23న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర కార్యవర్గ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## నిమ్స్ న్యూరో సర్జరీ వైద్యుల ఘనత

**హైదరాబాద్, జూన్ 7,(ప్రభాతవార్త):**
అత్యంత సంక్లిష్టమైన మెదడు కణితి సర్జరీని చేసి నిమ్స్ వైద్యులు ఘనత సాధించారు. సంగారెడ్డిజిల్లాకు చెందిన నరహరి (35) తీవ్ర తలనొప్పి వాంతులతో బాధపడుతు నిమ్స్ ఆసుపత్రికి వచ్చారు. తన సమస్యను నిమ్స్ న్యూరో సర్జరీ విభాగంలోని డా.వై తిరుపల్ బృందాన్ని సంప్రదించగా ఎంఆర్ఐ, సిటిస్కాన్ చేశారు. దీంతో మెదడు మధ్యభాగాన అతి ముఖ్యమైన రక్తనాళాల మధ్యలో ఉన్న ట్యూ గుర్తించారు. దీంతో వెంటనే ఆపరేషన్ నిర్వహించి విజయవంతంగా పూర్తి చేశారు. ఈబృందంలో డాక్టర్ తిరుమల్, డా.నిఖిల్, డా. విశాల్, డా.దీపక్‌లు ఉండగా ..డైరెక్టర్ నేగర బీరప్ప , న్యూరోసర్జరీ విభాగం అధిపతి డా.సువంద, డా.వంశీ అభినందనలు తెలిపారు.

# బడి బస్సు భద్రమేనా..?

**-గడువు ముంచుకొస్తున్నా నిద్రలేవరే !**

**-తెరుచుకోనున్న స్కూళ్లు, కాలేజీలు**

**-బస్సుల ఫిట్‌నెస్ పరీక్షల్లో జాప్యం**

**-ఆ దిశగా దృష్టి సారించని ఆర్టీఏ**



**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త :**
పాఠశాలలు, కళాశాలలు త్వరలో తెరుచుకోనున్నాయి. ఈ నేపథ్యంలో.. ప్రతి ఏటా విద్యా సంస్థల ప్రారంభానికి ముందు అంటే మే నెలలోనే అన్ని బడి బస్సులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించి ఫిట్‌నెస్‌ను ధ్రువీకరించే రవాణాశాఖ ఈసారి ఆ దిశగా దృష్టి సారించలేదు. కేవలం బస్సుల కండీషన్‌ను పరిశీలించడమే కాకుండా పిల్లల భద్రతపై విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, డ్రైవర్లకు అవగాహ కల్పించేందుకు ఆర్టీఏ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలి. కానీ.. బడి పిల్లల భద్రతలో ఎంతో కీలకమైన ఈ ప్రక్రియ కొంతకాలంగా మొక్కుబడిగా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ప్రతి సంవత్సరం ఎక్కడో ఒక చోట స్కూల్ బస్సులు ప్రమాదానికి గురవుతూనే ఉన్నాయి. బస్సుల నిర్వహణలో విద్యా సంస్థల నిర్లక్ష్యం, డ్రైవర్ల అజాగ్రత్త, అంటెడర్లు లేకపోవడం వంటి కారణాలతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రతి బస్సులో అటెండర్ తప్పనిసరిగా ఉండాలనే నిబంధన కొన్ని చోట్ల అమలు కావడంలేదు. బస్సు ముందూ వెనుకా ఎవరూ లేరని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే ముందుకు కదిలించాల్సి ఉండగా కొందరు డ్రైవర్లు ఈ చిన్న జాగ్రత్త పాటించకపోవడంతో గతంలో పలుచోట్ల ప్రమాదాలు జరిగాయి. ఇటువంటి అంశాల్లో అప్రమత్తం చేయవలసిన రవాణాశాఖ ఆ దిశగా ఎలాంటి కార్యాచరణ చేపట్టకపోవడం శోచనీయం.

**10 వేలకుపైగా...**

స్కూళ్లు, ఇంజనీరింగ్ కళాశాలలు తదితర విద్యా సంస్థల్లో చదువుకొనే విద్యార్థుల రవాణా సదుపాయం కోసం సుమారు 10వేలకు పైగా బస్సులు ఉన్నాయి. నిత్యం లక్షలాది మంది ఈ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. నాలుగేళ్ల క్రితం కాలం చెల్లిన బస్సులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టినప్పటికీ.. ఇంకా కొన్ని చోట్ల 15 ఏళ్లు దాటిన వాహనాలు ఉన్నట్లు సమాచారం. కొంతమంది మోటారు వాహన తనిఖీ అధికారులు నిర్వహించే ఉత్తుత్తి తనిఖీలతో కాలం చెల్లినవి కూడా యథేచ్ఛగా రోడ్డెక్కుతున్నాయి. మరోవైపు సామర్థ్యం లేని బస్సులకు సైతం ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

**ఈ నిబంధనలు తప్పనిసరి..**

- బస్సు పసుపు రంగులో ఉండాలి. విద్యార్థులు బస్సులోకి ఎక్కడం, దిగడం డ్రైవర్‌కు స్పష్టంగా కనిపించేలా కన్వెక్స్ క్రాస్ వ్యూ అద్దాలుండాలి.
- బస్సు లోపలి భాగంలో పెద్ద పారదర్శకమైన అద్దం ఏర్పాటు చేయాలి. దీనివల్ల లోపల ఉన్న పిల్లలు కూడా డ్రైవర్‌కు కనిపిస్తారు.
- బస్సు ఇంజిన్ కంపార్ట్‌మెంట్‌లో ఒక అగ్నిమాపక యంత్రం (ఫైర్ ఎక్స్‌టింగ్విషర్) పొడి అందుబాటులో ఉండాలి. అత్యవసర ద్వారం ఉండాలి. ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలి.
- సదరు పాఠశాల / కళాశాల పేరు, టెలిఫోన్, మొబైల్ నంబర్లు, పూర్తి చిరునామా బస్సుకు ఎడమవైపున ముందుభాగంలో రాయాలి.
- వాహనానికి నాలుగువైపులా పై భాగం మూలాల్లో (రూఫ్‌పై కాదు) బయటి వైపు యాంబర్ (గాఢ పసుపు పచ్చ) రంగు ఫ్లాపింగ్ లైట్లను ఏర్పాటు చేయాలి. పిల్లలు దిగేటప్పుడు, ఎక్కేటప్పుడు ఈ లైట్లు వెలుగుతూ ఉండాలి.
- సదరు వాహనం స్కూల్ బస్సు అని తెలిసేలా ముందుభాగంలో పెద్ద బోర్డుపై 250ఎంఎంకు తగ్గని విధంగా ఇద్దరు విద్యార్థులు (ఒక అమ్మాయి, ఒక అబ్బాయి) నల్లరంగులో చిత్రంచి ఉండాలి. ఆ చిత్రం కింద 'స్కూల్ బస్సు' లేదా 'కళాశాల బస్సు' అని నల్ల రంగులో కనీసం 100 ఎంఎం సైజు అక్షరాల్లో రాయాలి. అక్షరాల గాఢత సైజు కనీసం 11 ఎంఎం ఉండాలి.
- బస్సు తలుపులు సురక్షితమైన లాకింగ్ సిస్టమ్‌తో ఉండాలి. సైడ్ విండోలకు అడ్డంగా 3 లోహపు కడ్డీలను ఏర్పాటు చేయాలి. సీటింగ్ సామర్థ్యం కంటే ఎక్కువ మందిని తీసుకెళ్లొద్దు.

**డ్రైవర్ల అర్హతలివీ...**

- డ్రైవర్ వయసు 60 ఏళ్లకు మించొద్దు. పాఠశాల యాజమాన్యం ప్రతి డ్రైవర్ ఆరోగ్య పట్టికను విధిగా నిర్వహించాలి. యాజమాన్యం తమ సొంత ఖర్చుతో డ్రైవర్లకు ప్రతి 3 నెలలకోసారి రక్తపోటు, షుగర్, కంటి పరీక్షలు చేపట్టాలి.
- డ్రైవర్‌ను నియమించేందుకు ముందు అతని అర్హతలు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర అంశాలపై సంబంధిత ఆర్టీఏ అధికారులను సంప్రదించాలి.
- బస్సు డ్రైవింగ్‌లో కనీసం అయిదేళ్ల అనుభవం ఉండాలి. డ్రైవర్, అటెండర్ తప్పనిసరిగా యూనిఫాం ధరించాలి.

# మీకోసం 'అప్పుల ఊబి' పొంచి ఉంది

**-డీమ్యాట్ అకౌంట్ నిబంధనల పేరుతో బెదిరింపులు**

**-పెట్టుబడికి డబ్బు లేకపోతే ఋణాలు ఇప్పించి దోపిడీ చేస్తారు**

**-సినీ ఫక్కీలో జరుగుతున్న మోసాలు**



**హైదరాబాద్, జూన్ 07, ప్రభాతవార్త:**
మోసాల్లో రోజుకో కొత్త పంథా ఎంచుకుంటున్న సైబర్ నేరగాళ్ళు, సామాన్యులను అప్పుల ఊబిలోకి తోసేసి మరీ వారి నుంచి డబ్బు కాజేస్తున్నారు. గతంలో రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులు లోన్ యాప్ ముఠాలను అరెస్ట్ చేసినప్పుడు, పరిచయం లేని వ్యక్తులకు ఫోన్ చేసి ఋణం తీసుకున్నందుకు డబ్బు కట్టమంటూ బెదిరించిన సంఘటనలు బయట పడ్డాయి. ప్రజల్లో అవగాహన పెరగడంతో ఇటువంటి నెరాలు చాలా వరకూ తగ్గుముఖం పట్టాయి. అయితే తాజాగా ఋణాల మార్గంలో మరో కోణాన్ని అనుసరిస్తున్నారు సైబర్ నేరగాళ్ళు. సెక్యూరిటీ, లేదా పెట్టుబడి పేరుతో సంపన్నుల వద్ద దోచుకోవడం కష్టతరమైన నేపథ్యంలో, మధ్యతరగతి సామాన్యులకు లోన్ ఇప్పించి మరీ భారీ మొత్తంలో దోపిడీ చేస్తున్నారు. సినీఫక్కీలో సాగిన ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు విశాల్ నటించిన అభిమన్యుడు సినిమా గుర్తురాక మానదు. ఇటువంటి ఉదంతాల్లో బాధితుడిని నేరుగా కలవకుండా, ఏజెంట్లనూ నియమించకుండా వ్యవస్థల్లోని లొసుగులను అడ్డం పెట్టుకుని, ప్రభుత్వ నియంత్రణా సంస్థల పేర్లు చెప్పి సామాన్యులను భయపెట్టి మోసం చేస్తున్నారు. తెరిచిన డీమాట్ ఎకౌంట్లో గనుక పెట్టుబడి పెట్టకుండా వదిలేస్తే సెక్యూరిటీ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) నుంచి ఆటోమేటిక్ పెనాలిటీ పడుతుందని లీగల్ హెచ్చరికలకు పాల్పడుతున్నారు. పైపైన సమాచారం మాత్రమే తెలుసుకున్న సామాన్యులు, ఈ కేటుగాళ్ళ మాట నమ్మక తప్పడంలేదు. తాజాగా నగరంలో ఇటువంటి సైబర్ మోసంలో బాధితుడి తాహతకు మించి లక్షలు కాజేశారు సైబర్ దొంగలు. అది కూడా వీళ్ళు దోపిడీ చేయడానికి ఋణం ఇప్పించి మరీ దోచేశారు.

**మోసాల కోసం ఋణాలు:**

రుణం ఇప్పించి మరీ ఒక సామాన్యుడి నుంచి రూ.34.90 లక్షలు కొట్టేసిన ఘటన తాజాగా చోటు చేసుకుంది. ఓల్డ్ బోయిన పల్లి ప్రాంతానికి చెందిన వ్యక్తి ఫిర్యాదుతో సీసీఎస్ సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసుల వివరాల ప్రకారం, నగరానికి చెందిన బాధితుడు వాట్సాప్‌లో 140మంది సభ్యులు గల 657ఐ సెకెన్ అనే గ్రూప్ లో చేరాడు. వారంతా నకిలీ పేర్లతో ఆ గ్రూప్‌లో ఉన్నారనే విషయం బాధితుడు గ్రహించలేకపోయాడు. అందులో రోజూ వారీ లావాదేవీలు, లాభాల గురించి చర్చించుకోవడంతో బాధితుడు ఆకర్షితుడయ్యాడు. ఇందులో చేరిన 15 రోజుల వ్యవధిలో అతడు లక్షలు పోగొట్టుకున్నాడు. గ్రూప్ అడ్మిన్ పంపిన లింక్ ద్వారా ఫేక్ బ్రోకరేజ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నాడు. ఐతే, స్టాక్ మార్కెట్‌లో పబ్లిక్ ఆఫర్ పేరుతో ఇక ప్రైవేటు సంస్థ పేర్కొంది. పెట్టుబడులు పెట్టాలంటూ కొత్తగా చేరిన బాధితుడికి యాప్ ప్రతినిధుల నుంచి ఫోన్లు వచ్చాయి. కానీ అతడు అందుకు నిరాకరించగా, సెబీ నుంచి భారీ పెనాల్టీ ఎదుర్కోవలసి వస్తుందంటూ భయపెట్టారు. కానీ తన వద్ద డబ్బు లేదనే విషయం తెలుపగా, బజాజ్ క్యాపిటల్ నుంచి బారీగా లోన్ ఇప్పించి మరీ పెట్టుబడులు పెట్టించారు. లాభాలు వచ్చినట్లు యాప్‌లో కనబడగా, పెట్టుబడి పెట్టిన వ్యక్తి విత్‌డ్రా చేసే ప్రయత్నం చేశాడు. కానీ అది కుదరకపోగా, లోన్ ఇప్పించిన ప్రతినిధులకు ఫోన్ చేయగా వారు స్పందించలేదు. తాను మోసపోయానని ఆలస్యంగా గ్రహించిన బాధితుడు, బజాజ్ కేపిటల్ వాళ్ళకు ఋుపసడిపోయాడు. దాంతో దిక్కు తోచని స్థితిలో సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**లోన్ పేరుతో గోప్యంగా దోచేశారు :**

బ్యాంకుల నుంచి ఇన్స్‌టెంట్ లోన్ సదుపాయాన్ని ఆసరాగా తీసుకున్న సైబర్ నేరగాళ్ళు ఇతరుల పాన్ కార్డు ద్వారా గోప్యంగా లక్షల రూపాయల లోన్లు తీసుకుని సామాన్యులను అప్పుల పాలు చేస్తున్నారు. ఇటువంటి ఘటనలు గతంలో యూసుఫ్ గుడాలో జరిగింది. సునీల్ అనే వ్యక్తి పాన్ కార్డు ద్వారా అతడి ప్రమేయం లేకుండా వివరాలు తెలుసుకున్న సైబర్ నేరగాళ్ళు, గోప్యంగా లోను తీసుకుని అతడిని అప్పుల ఉచ్చులో పడేశారు. బాధితుడి పేరుమీద ఆన్‌లైన్‌లో ఇన్‌స్టెంట్ లోన్ సదుపాయంతో ఆరు బ్యాంకుల నుంచి రూ.6లక్షలు అప్పు తీసుకున్న విషయం బాధితుడి సిబిల్ స్కోర్ తక్కువగా ఉండడం గమనించే వరకూ బయట పడలేదు. దాంతో సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించిన అతడు, తన పేరు మీద ఆరు లోన్లు ఉన్న సంగతి తనకే తెలియదని వాపోయాడు. ఇటువంటి కేసులు పునరావృతమవుతున్నా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవడం లేదని పోలీసులు అంటున్నారు. స్టాక్ మార్కెట్‌కు చెందిన ఎటువంటి లావాదేవీలో అయినా ఐనా ఫోన్లో సెబీ వంటి ప్రభుత్వ సంస్థల పేర్లు చెప్పి పెనాలిటీ బెదిరింపులకు పాల్పడితే, అది సైబర్ నేరగాళ్ళ చర్యగా పరిగణించి తక్షణమే సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నెంబర్ 1 9 3 0 కి ఫోన్ చేయమనీ, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిరియాదు చేయమని సూచించారు. అప్పు తీసుకున్నట్టుగా తమపై అపరిచితుల నుంచి వచ్చే తప్పుడు సమాచారాన్ని నమ్మొద్దనీ, అవతలి వ్యక్తికి ఎటువంటి డబ్బూ చెల్లించవద్దనీ తెలుపుతూ సామాజిక మాధ్యమంలో ఆ వివరాన్ని పెట్టడమే కాకుండా, కుటుంబీకులకీ, సన్నిహితులకీ అర్థమయ్యేలా నేరుగా తెలియపరచమే ఈ సమస్యకు పరిష్కారమని, తద్వారా బాధితుడి పేరు చెప్పి కుటుంబీకుల నుంచి డబ్బు గుంజే ప్రయత్నానికి అడ్డుకట్ట వేయవచ్చని పోలీసులు చెబుతున్నారు.

# దీపాదాస్ మున్షీతో ఎమ్మెల్యే శ్రీగణేష్ భేటీ

**కంటోన్మెంట్,జూన్ 7 ప్రభాతవార్త:**
కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఎన్.శ్రీగణేష్ ఘన విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం గాంధీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర కా ంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షి, మునుగోడు ఎమ్మెల్యే రాజ్‌గోపాల్ రెడ్డి, రోహిన్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి దీపాదాస్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియ జేశారు. అదే విధంగా ఎమ్మెల్సీ,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్‌ను ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు.



కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దీపాదాస్‌తో భేటీ అయిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్